


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 28-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 93 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో రాయలసీమకు

# ఉజ్వల భవిష్యత్తు



- సంపద సృష్టించాలి.. అది పేదలకు దక్కాలి
- మన శక్తి ఏంటో కేంద్రానికి తెలిసేలా నిర్మిస్తాం
- ఢిల్లీ వెళ్లి పోరాటం చేసినా కేంద్రం కనికరించలేదు
- జగన్‌కు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఇష్టం లేదు
- కడప ఉక్కు శంకుస్థాపన సభలో సీఎం చంద్రబాబు

కడప: కడపలో ఉక్కు పరిశ్రమతో రాయలసీమ చరిత్ర పూర్తిగా మారుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ నిర్మాణాన్ని వీలైనంత త్వరలోనే పూర్తి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు. కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె వద్ద ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. మన శక్తి ఏంటో కేంద్రానికి తెలియజెప్పేలా ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు.

నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినా కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆయన విమర్శించారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఢిల్లీ వెళ్లి పోరాటం చేసినా కేంద్రం కనికరించలేదన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. ఎన్నిసార్లు చెప్పినా కేంద్రం పట్టించుకోకపోవడంతో 60 రోజుల అల్టిమేటం ఇచ్చామని, ఆలోపు ముందుకు రావాలని కేంద్రాన్ని కోరామన్నారు.

అప్పటికీ స్పందించపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ ఏర్పాటు బాధ్యతను తీసుకుందన్నారు.

### జగన్‌కు ఇష్టం లేదు..

రాష్ట్రానికి న్యాయం చేయాలని కేంద్రంపై పోరాడుతుంటే తెదేపా నేతలపై ఐటీ దాడులు చేయిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. కేంద్రం మనల్ని బానిసలుగా.. పన్నులు కట్టే యంత్రాలుగా మాత్రమే చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన ప్రతిపక్ష నాయకులు ఉక్కు పరిశ్రమపై పోరాడకుండా పారిపోయే పరిస్థితికి వచ్చారని పరోక్షంగా వైకాపాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

పరిశ్రమ ఏర్పాటుకు వైకాపా అధినేత జగన్ ఏనాడైనా ప్రయత్నం చేశారా అని చంద్రబాబు ప్రశ్నించారు. గతంలో స్టీల్ ప్లాంట్ కోసం 12 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇస్తే తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారని.. రూ.30వేల కోట్ల విలువైన ఐరన్ ఓర్‌ను దోచుకున్నారని ఆయన విమర్శించారు.

జగన్ వంటి నేతలకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఇష్టం తరువాయి 2లో..

# వంచనపై గర్జన దీక్ష

ప్రజలను నడిరోడ్డుపై పడేశారు .. హోదా కావాలని తెలుగు జాతి కోరుకుంటోంది

ఏపీ నష్టపోవడానికి చంద్రబాబే కారణం .. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి




న్యూఢిల్లీ: విభజన వల్ల అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన ప్రత్యేక హోదా సాధన కోసం ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురువారం ఢిల్లీలో చేపట్టిన వంచనపై గర్జన దీక్ష ప్రారంభమైంది. ప్రత్యేక హోదా, విభజన చట్టం లోని హామీల అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా దేశ రాజధాని నడిబొడ్డున జంతర్‌మంతర్ వద్ద వైఎస్సార్ సీపీ ఈ దీక్ష చేపట్టింది. ప్రస్తుతం ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్న వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ దీక్ష చేపట్టినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. విభజన హామీలపై నాలుగేళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న వైఎస్సార్ సీపీ.. హోదా సాధన కోసం ఇప్పటికే పలుమార్లు ఏపీలోని వివిధ జిల్లా కేంద్రాల్లో వంచనపై గర్జన దీక్షలు నిర్వహించింది. అంతేకాకుండా పార్టీకి చెందిన తరువాయి 2లో..

### హస్త కళా వైభవ ప్రతీక

# సరస్ డ్వాక్రా బజార్



వార్త 7వ పేజీలో..

# హోదా విషయంలో పోరాడితే కేసులా..

### ప్రధాని మోదీతో బాబు లాలూచీ

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు ప్రధాని మోదీతో లాలూచీ పడ్డారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విమర్శించారు. అప్పుడు ప్యాకేజీకి ఒప్పుకున్న చంద్రబాబు ఆర్థికమంత్రి జైట్లీకి సన్మానం కూడా చేశారని గుర్తు చేశారు. హోదా కోసం పోరాడితే పీడీ యాక్ట్‌తో కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి హోదా సాధించని చంద్రబాబుపై ఎలాంటి కేసులు పెట్టాలని ప్రశ్నించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వైఎస్సార్‌సీపీ గురువారం చేపట్టిన వంచనపై గర్జన దీక్ష లో ఆయన మాట్లాడారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై వైఎస్సార్‌సీపీ నాలుగేళ్లుగా తరువాయి 2లో..

# ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ ప్రవీణ్‌కుమార్

### తెలంగాణ సీజేగా టీబీ రాధాకృష్ణన్ కొనసాగింపు



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. జనవరి 1న ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ రాధాకృష్ణన్‌ను తరువాయి 2లో..




## ఏపీలో పర్యాటకాభివృద్ధికి సింగపూర్ సహకారం

### మంత్రి నారా లోకేశ్

సింగపూర్: ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ద్వీపాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉంటేనే పర్యాటక పరంగా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సింగపూర్ మంత్రి ఈశ్వరన్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు సూచించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా సింగపూర్ టూరిజం బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎడ్వర్డ్‌తో పాటు సింగపూర్ మినిస్టర్ ఇన్‌ఛార్జ్ ఆఫ్ ట్రేడ్ రిలేషన్స్ ఈశ్వరన్‌తోనూ మంత్రి విడివిడిగా సమావేశమయ్యారు. సింగపూర్‌లో టూరిజం అభివృద్ధికి తీసుకున్న చర్యలు, రానున్న కాలంలో మరింతగా టూరిజం అభివృద్ధికి తీసుకొస్తున్న పాలసీల గురించి మంత్రి నారా లోకేశ్‌కు ఎడ్వర్డ్ వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం అభివృద్ధికి సింగపూర్ సహకారం కావాలని లోకేశ్ కోరారు. సింగపూర్ పాలసీలు అధ్యయనం చేసి టూరిజం అభివృద్ధికి మరిన్ని చర్యలు తరువాయి 2లో..



# చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



విజయనగరం : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. స్థానిక 9వ వార్డు పరిధిలో ఓల్డ్‌బస్టాండ్ రేషన్ డిపోలో గురువారంచంద్రన్న సంక్రాంతి కానులక పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవిభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలు పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సరుకులను పంపిణీ చేస్తోందన్నారు. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సరుకుల పంపిణీలో డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతీ కుటుంబం ఆనందంగా జరుపుకునేందుకు చంద్రన్న సంక్రాంతి కానుక పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచితంగా సరుకులను పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా యూత్ పార్లమెంట్



విజయనగరం: విజయనగరం డివిజన్ స్థాయిలో యువతకు చట్టసభలపై అవగాహన కల్పించేందుకు తద్వారా బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేందుకు యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ సంయుక్తంగా యూత్ పార్లమెంట్‌ను గురవారం స్థానిక ఆదిత్య డిగ్రీ కాలేజీలో నిర్వహించారు. ఇందులో ఎంపిక యువజన సదస్సుపై అవగాహనకార్యక్రమం జరిగింది. వివిధ కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని స్పీకరు, డిప్యూటీ స్పీకర్, పాలకపక్షం, ప్రతిపక్షం నేతలుగా వివిధ విషయాలపై చర్చించారు. యూత్ పార్లమెంట్‌లో సభ్యులుగా ఉండడానికి కావల్సిన వివిధ నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ, తక్షణ స్పందన తదితర అంశాలయూత్ పార్లమెంట్ ప్రభంధకుడు , ప్రముఖ సైకాలజిస్ట్ డా.ఎన్.వి.సూర్యనారాయణ తెలిపారు. వారితో ప్రాక్టీస్ చేయించారు. రీసోర్స్ పర్సన్‌గా డా.హరిబాబు తమ్మినేని, వైస్‌ప్రిన్సిపాల్, (లెండి ఇంజినీరింగ్ కాలేజీ,), పోర్ట్ సిటీ స్కూల్ ప్రిన్సిపాల్ రవి.కె.మండా వ్యవహరించగా , సెట్విజ్ సిఇఓ పి.నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ వి.వి.అప్పల నాయుడు, సీనియర్ సహాయకులు వి.శ్రీనివాస్ చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ డి.దామోదర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

# జగన్‌ను కోరారు : పార్టీ నెరవేర్చించి : మజ్జిశ్రీను

## పలువురికి ఆర్థిక సహాయం



విజయనగరం: జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర లోభాగంగా రాష్ట్రవైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి చీపురుపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన పాదయాత్రలో గుర్లమండలానికి చెందిన పలువురు రోగులు ఆయనను కలసి వారి కష్టాలను విన్నవించుకున్నారు. పక్షవాతంతో బాధపడుతున్న గుర్లమండలం, ఎస్.ఎస్.ఆర్.పేటకు చెందిన బంకపల్లి జోగులు, కెల్ల గ్రామానికి చెందిన అంబళ్ల రామకృష్ణ, అదే గ్రామానికి చెందిన సుజాత గత కొంతకాలంగా కాలేయ వ్యాధితోను బాధపడుతున్నారు. నిరుపేదలైన వీరు వైద్యం చేయించుకోలేని స్థితిలో జగన్‌మోహన్ రెడ్డికి మొరపెట్టుకున్నారు.మణ్యపురిపేట నివాసి వికళాంగుడైన రోహిత్‌కూడా జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తనకష్టాలు చెప్పుకున్నారు. అందుకుస్పందించిన జగన్‌మోహన్‌రెడ్డి పార్టీపరంగా వారందరినీ ఆదుకోవాలని జిల్లావైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్నశ్రీను)ను జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు గురువారం మజ్జి శ్రీనివాసరావుతోపాటు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గపార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్‌లు అనారోగ్య బాదితులైన సుజాతకు రూ॥ 10,000/- లు, బంకపల్లి జోగులుకు రూ॥ 20,000/-లు, అంబళ్ల రామకృష్ణకు రూ॥ 20,000/-లు వంతున ఆర్థిక సహాయంతోపాటు, వికలాంగుడైన రోహిత్‌కు మూడు చక్రాల సైకిళు అందజేశారు.సహాయమందుకొన్న బాదితులు జగన్‌మోహన్‌రెడ్డికి, మజ్జి శ్రీనివాసరావులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టరు కె.వి.సూర్యనారాయణరాజు, మండల పార్టీ అధ్యక్షులు శీర అప్పలనాయుడు, పార్టీనాయకులు పొట్నూరు సన్యాశినాయుడు, బోల్ల మణి, మాజీ వైస్.ఎం.పి.పి. కెల్ల రమణ, డి.ఎల్.డి.ఎ.చైర్మెన్ బంగారునాయుడు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మేలుకొలుపులు ...

## స్వామివారికి పల్లకి సేవ



పరవాడ : ధనుర్మాసం సందర్భముగా పరవాడ రామాలయములో ప్రతిరోజు ఉదయము సమరసత సేవ ఫౌండషన్ అధ్వర్యములో రామాలయము నుండి శ్రీరాముని చిత్రపటం తో భక్తులు గ్రామ పురవీధులలో స్వామివారిని పల్లకీలో ఊరేగించి భక్తిపాటలు పడుతున్నారు.

పూర్వకాలం నుండి వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవాలనే ఈ మేలుకొలుపులు కార్యక్రమాన్ని కొనసాగిస్తు న్నామని దీనివలన గ్రామానికి , సమాజానికి మేలు జరుగుతుందని మండల కన్వీనర్ చుక్క సన్యాశిరావు పెర్కొన్నారు .ప్రతిరోజు సాయింత్రం రామాలయములో భజన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని గ్రామానికి చెందిన భక్తుల ఎక్కువమంది హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు . ఈ కార్యక్రమములో ఫౌండేషన్ ప్రతినిధులు పైల పోతునాయుడు (పెద్దింటి) ,కొరుపోలు గంగాధర్, వానపల్లి అప్పలరాజు, గండి లోకేష్ , రెడ్డి రమణమ్మ ,కంకటాల సత్యవతి , భద్రావతి, రాజేశ్వరి , ద్వారపూడి శ్రీను, బ్రహ్మాజీ పాల్గొన్నారు.

# వచ్చేనెల 11న తపాలా అదాలత్

విజయనగరం : విశాఖ రీజియన్ పరిధిలో తపాలా వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించేందుకు జనవరి 11వ తేదీన 96వ తపాలా అదాలత్ నిర్వహిస్తున్నామని విశాఖ రీజియన్ పోస్ట్ మాస్టర్ కార్యాలయం సహాయ సంచాలకులు అరవింద్ పాండా తెలిపారు.

ఆ రోజు ఉదయం 10గంటలకు విశాఖ ఎం.వి.పి బస్ కాంప్లెక్స్ సమీపాన ఉన్న పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయంలో తపాలా సర్వీసులకు సంబంధించిన ప్రత్యేక ఫిర్యాదులు కూడా స్వీకరిస్తామన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని వినియోగదారులు ఈ నెల 28వ తేదీలోగా ఫిర్యాదులు పంపించాలన్నారు.

# ప్రతిభతో అద్భుతాలు సృష్టించండి

## జెడ్పీ చైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి



విజయనగరం : ప్రతి ఒక్క విద్యార్థిలో ప్రతిభ దాగివుంటుందని దానికి సానపడితే అద్భుతాలు సృష్టించవచ్చని జిల్లా పరిషత్ చైర్పర్సన్ డా.శో ఎభా స్వాతిరాణి అన్నారు. గురువారం జిల్లాలో బొండపల్లి మండలం గాయత్రి టెక్నో పాఠశాలలో రెండురోజులు పరగనున్న 46 జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్ణను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 6వేల మంది ప్రేవేటు చదువు మానేసి ప్రభుత్వ పాఠశాలో ప్రవేశం పొందారని తెలిపారు. మెరుగైన వసతులు, విద్యాబోధన ఇక్కడ జరుగుతుందని గమనించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా.కె.ఎ.నాయుడు మాట్లాడుతూ గజపతినగరం నియోజకవర్గం ఒక వాద్య హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో వివిధ పాఠశాలలనుంచి 200 ప్రదర్శనలు వచ్చాయి. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులను అలరించాయి. కార్యక్రమంలో ఎంఎల్‌సి.గాదె శ్రీనివాసులు నాయుడు, డిఇఓ జి.నాగమణి, సర్వశిక్ష అభియాన్ పి.ఓ శ్రీనివాసరావు, గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ జగదీశధ్వరీ, జెడ్పీటిసి బాలాజీ, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మార్పుతోనే స్వచ్ఛ విశాఖ సాధ్యం

- రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించండి
- పుడ్‌పాత్‌పై ఆక్రమణలు లేకుమడా చూడండి
- ప్రజలు గెడ్డల్లో, కాలువలలో చెత్త వేయకుండా చూడండి
- ప్రజలలో మార్పు వచ్చిననాడే స్వచ్ఛ విశాఖ సాధ్యం
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



కంచరపాలెం: నాలుగవ జోన్‌కు చెందిన 80 అడుగుల రోడ్‌లో మిగిలిన పనులు పూర్తి చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కోన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 33వ వార్డు టి.సి.పాలెం, రైల్వే న్యూకాలనీలలో గురువారం ఆయన పర్యటించారు. యం.యస్ఎఫ్.-4 ప్రాంతంలోని రోడ్లు, రోడ్ల మార్జిన్లు, గెడ్డలను పరిశీలించారు. రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించాలని పుట్‌పాత్‌లుపై ఆక్రమణలు లేకుండా చూడాలని ఆదేశించారు. యం.యస్.ఎఫ్‌కు ఆనుకొని ఉన్న మార్కెట్‌ను వినియోగించు కోనేలా చూడాలని పేర్కోన్నారు. అనంతరం ఇంటిఇంటి నుండి చెత్త సేకరణ నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు గెడ్డల్లో, కాలువల్లో చెత్త వేయకుండాచూడాలని, ప్రజలలో మార్పు వచ్చిన నాడే స్వచ్ఛ విశాఖ సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఓపెన్ పోగులు లేకుండా చూడాలని, ఓపెన్ స్థలాలను పరిశుభ్రపరచాలని పేర్కోన్నారు. పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఇ.ఇ నరశింహారావు, ఏసిపి అమ్మాజీరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గోన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
e-Procurement
e-Pro.Tender Notice No.19/2018-19/EE(PD-I)/GVMC, Dt:26-12-2018

| | | |
|---|---|---|
| 01. | Number of Works | : (5-Five) |
| 02. | Value of Works (ECV) | : Rs.24.63 Lakhs |
| 03. | Bid Download starting Date | : 27-12-2018 at 11.00 AM |
| 04. | Bid Download ending Date | : 10-01-2019 at 2.00 PM |
| 05. | Last date & time for receipt of bids | : 10-01-2019 at 3.00 PM |
| 06. | Price bid opening date | : 10-01-2019 at 4.00 PM |

For further details visit http://www.apeprocurement.gov.in
Contact Executive Engineer (PD-I):9848308824
For Commissioner GVMC

**మొదటి పేజీ తరువాయి**

# ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు

లేదన్నారు. ఉక్కు పరిశ్రమతో ఇక్కడి భూములకు విలువ పెరిగి రైతులు ఆనందంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదా అని సీఎం ప్రశ్నించారు.

**సంపద సృష్టించాలి.. అది పేదలకు దక్కాలి**

రాయలసీమ అభివృద్ధికి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నామని చంద్రబాబు చెప్పారు. నెలలోపు ఉక్కుపరిశ్రమ భూసేకరణ పూర్తి చేసి, 3 నెలల్లో పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించానని తెలిపారు. కుప్పం కంటే పులివెందులకు నీళ్లిస్తానని చెప్పానని, చిత్రావతి ద్వారా నీళ్లిచ్చామన్నారు. రాబోయే రెండేళ్లలో గోదావరి నీళ్లు పెన్నాకు రానున్నాయని సీఎం చెప్పారు.రాయలసీమను పరిశ్రమల గడ్డగా తయారు చేసే బాధ్యత తనదని, కడప ఉక్కు పరిశ్రమతో పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలివస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ సిటీని ఏర్పాటు చేస్తామని, గండికోటను పర్యాటక కేంద్రంగా తయారు చేసే అవకాశముందని చెప్పారు. ఒక్క పైసా అవినీతి లేకుండా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమాల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉంచుతున్నామని చంద్రబాబు వివరించారు. ప్రపంచంలోనే సాంకేతికతను ఎక్కువగా వినియోగిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశే అన్నారు. పేదరికం లేని సమాజాన్ని చూడటమే తన లక్ష్యమని చెప్పారు. సంపద సృష్టించాలని, అదంతా పేదలకు దక్కాలని సీఎం ఆకాంక్షించారు. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాల్సిన అవసరముందని చెప్పారు.

# వంచనపై గర్జన దీక్ష



ఎంపీల చేత వారి లోక్‌సభ సభ్యత్వాలకు కూడా రాజీనామాలు సమర్పించి.. ఢిల్లీ వేదికగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను చాటి చెప్పారు. దీక్ష ప్రారంభానికి ముందు వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి నివాసంలో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ దీక్షలో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గురువారం సాయంత్రం వరకు ఈ దీక్ష కొనసాగనుంది.



**హోదా కావాలని తెలుగు జాతి కోరుకుంటోంది**
**వైఎస్సార్ సీపీ నాయకులు జంగా కృష్ణమూర్తి**

వైఎస్సార్ సీపీ నాయకులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు నాయుడు యూటర్న్ తీసుకుని ఏపీ తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కావాలని తెలుగు జాతి మొత్తం కోరుకుంటుందని తెలిపారు. హోదా కోసమే వైఎస్సార్ సీపీ ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేశారని గుర్తుచేశారు. ప్రత్యేక హోదా జననేత వైఎస్ జగన్‌తోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజలను నడిరోడ్డుపై పడేశారుః మల్లాది విష్ణు**

మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై హామీ ఇచ్చిన బీజేపీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ప్రజలను నడిరోడ్డున పడివేసి ఎవరి దారి వారు చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోదాపై చంద్రబాబు ఎప్పుడో చేతులెత్తేసి.. ప్రస్తుతం కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్‌లతో ప్రజలకు ఏ మాత్రం లాభం లేదని అన్నారు. కేంద్రంపై అవిశ్వాసం పెట్టిన మొట్టమొదటి పార్టీ వైఎస్సార్ సీపీనే అని గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్‌ను తిట్టిన చంద్రబాబు నేడు అదే పార్టీతో కలిశారని ఎద్దేవా చేశారు. హోదా కోసం వైఎస్సార్ సీపీ లోక్‌సభ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారని.. అందరం కలిసి రాజీనామాలు చేద్దామంటే పారిపోయిన చరిత్ర చంద్రబాబుదని అన్నారు. టీడీపీ నేతలు దమ్ముంటే తమతో కలిసి రావాలని.. మోదీ ఇంటి వద్ద ధర్నా చేద్దామని పిలుపునిచ్చారు.

# ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ ప్రవీణ్‌కుమార్

## తెలంగాణ సీజేగా టీబీ రాధాకృష్ణన్ కొనసాగింపు

తెలంగాణ సీజేగా కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వీరితో పాటు జస్టిస్ ఆర్ఎస్ చౌహన్, జస్టిస్ రామ సుబ్రమణియన్‌ను తెలంగాణకు కేటాయిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో తెలంగాణకు కేటాయించిన న్యాయమూర్తుల సంఖ్య 13కు చేరింది. ఉమ్మడి హైకోర్టును విభజిస్తూ రాష్ట్రపతి బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు విభజన, న్యాయమూర్తుల కేటాయింపు జరిగినప్పటికీ ప్రధాన న్యాయమూర్తి ఎవరనేది ఆ ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఈ నేపథ్యంలో ఈ నియామకాలు జరిగాయి. ఉమ్మడి హైకోర్టులో మొత్తం 27 మంది న్యాయమూర్తులు సేవలందిస్తుండగా 14 మందిని ఏపీకి, 10 మందిని తెలంగాణకు కేటాయించారు. ఏపీకి కేటాయించిన వారిలో జస్టిస్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు. వారందరిలో సీనియర్‌గా ఉన్న ఉన్న నేపథ్యంలో జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వులతో ఏపీలో 14 మంది, తెలంగాణలో 13 మంది న్యాయమూర్తులు సేవలందించనున్నారు.

# హోదా విషయంలో పోరాడితే కేసులా..

పోరాటం చేస్తోందన్నారు. ఇతర పార్టీల్లో గెలిచిన నేతలను తన పార్టీలోకి తీసుకోవడమే చంద్రబాబుకు తెలిసిన పని అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఏపీకి ప్రత్యేక హోద ప్రకటించాలని మోదీని డిమాండ్ చేశారు.

**వైఎస్ జగన్ సీఎం కావడాన్ని ఎవరూ ఆపలేరుః పృథ్వీ**

వైఎస్సార్‌సీపీ నేత, నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో మహాకూటమి అనేది సిగ్గుమాలిన, అనైతిక కలయిక అని అభివర్ణించారు. ప్రజలు చంద్రబాబును తెలంగాణ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రాజన్న రాజ్యం, సంక్షేమ రాజ్యం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని అన్నారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ సీఎం కావాడాన్ని ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా వద్దని ప్యాకేజీ ముద్దని చంద్రబాబు అన్న వ్యాఖ్యలను గుర్తుచేశారు. కాంగ్రెస్ నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి గమ్యం లేదని ఎద్దేవా చేశారు. కొంతమంది నాయకులు సంక్రాంతికి హరిదాసుల్లా వచ్చి ప్రశ్నించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్‌తో టీడీపీ కలవడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో పర్యాటకాభివృద్ధికి సింగపూర్ సహకారం

తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో ఎఫ్1 హెచ్2ఓ బోట్ రేస్ కూడా విజయవంతంగా నిర్వహించామని మంత్రి వారికి వివరించారు. కేవలం భారతదేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులని ఆకర్షించడమే కాకుండా ఇతర దేశాల పర్యాటకులను సైతం ఆకట్టుకునే విధంగా టూరిజం సర్క్యూట్స్ అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి లోకేశ్ వివరించారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం ఇలా కనీసం ఐదు సర్క్యూట్స్ అభివృద్ధి చెయ్యాలని అనుకుంటున్నామన్నారు. దీనికి సింగపూర్ టూరిజం సహకారం కావాలని మంత్రి లోకేశ్ కోరారు. సింగపూర్ అభివృద్ధి గురించి మంత్రి ఈశ్వరన్ లోకేశ్‌కు వివరించారు. అమరావతి అభివృద్ధిలో పురోగతి గురించి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఈశ్వరన్‌కి లోకేశ్ తెలిపారు.

**ఎలక్ట్రానిక్ తయారీ హబ్‌గా ఏపీ..**

పార్టనర్‌షిప్ ఆఫీస్ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, సింగపూర్ కో-ఆపరేషన్ ఎంటర్‌ప్రైజస్ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. కేవలం నాలుగేళ్లలో అనేక పాలసీలు, రాయితీలు ఇవ్వడం ద్వారా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి ఆంధ్రప్రదేశ్ హబ్‌గా మారుతోందని తెలిపారు. మొబైల్ తయారీలో ఉన్న 200 విడిభాగాల తయారీ కంపెనీలను ఆంధ్రప్రదేశ్‌కి తీసుకొచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

టీసీఎల్ భూమి పూజ ఇటీవల జరిగిందని, త్వరలో రిలయన్స్ జియో, ఓల్టాస్ కంపెనీల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం చెయ్యనున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ రంగం అభివృద్ధికి క్లస్టర్ మోడల్ అమలు చేస్తున్నామన్నారు. ఎలక్ట్రానిక్స్ పార్కుల నిర్మాణం కోసం సహకారం కావాలని మంత్రి నారాలోకేశ్ సింగపూర్ ప్రతినిధులను కోరారు.

# నూతన వధూవరులకు చంద్రన్న పెళ్లి కానుక అందజేత

- ప్రజా సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది
- రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెంః రాష్ట్ర ప్రజల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్, 37 వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు. గురువారం ఉదయం నీలకంఠనగర్‌లో వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ గంకల అప్పారావు ముఖ్యమంత్రి పథకాలలో ఒకటైన చంద్రన్న పెళ్లి కానుకను వారికి అందజేశారు. ఈ సందర్భంగా గంకల అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని కేంద్రం అందుకు భిన్నంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించడం లేదని విమర్శించారు.

37 వ వార్డు పరిధిలో గల నీలకంఠనగర్ గ్రామ వాస్తవ్యులైన రంది సన్యాసి రావు ,రంది రావణమ్మ దంపతుల కుమార్తె రంది రాణికి వంజుల అశోక్ కుమార్‌కి జరిగిన వివాహానికి వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు ముఖ్య అతిధిగా హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన చంద్రన్న పెళ్లి కానుకను అందజేసి నవ వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవల నారాయణ స్వామి ,జన్మభూమి కమిటీ సభ్యులు, రొంగలి మహేశ్వరరావు ,శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదే

### విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర



అనకాపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనకాపల్లి నియోజకవర్గాన్ని 1,985 కోట్లు రూపాయలతో అభివృద్ధి చేసారని, ఈ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చొరవేనని,టిడిపి విశాఖ అర్బన్‌జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అన్నారు. జిల్లాలో ఎక్కడా లేనంత అభివృద్ధి అనకాపల్లిలో జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయునికి అనకాపల్లి ప్రజల్ని, నాయకుల్ని ఎంతో ఇష్టపడతారని, గత ఎన్నికల్లో ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన నాయకులు తమ స్వార్ధాల కోసంపార్టీలు మారినా ఇక్కడ నాయకులు , కార్యకర్తలు అప్పట్లో జరిగిన పంచాయితీ ఎన్నికలు, ఎంపీటీసీ ఎన్నికల్లో అలాగే 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేను, ఎంపీను గెలుపించుకోవడంలో చంద్రబాబునాయుడు గుర్తుంచుకుని అనకాపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఎవరూ ఊహించని విధంగా తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయడంలో గాని, నియోజకవర్గంలో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు పూర్తిచేయడంలో గాని, ఆధరణ పథకంలో బిసి , ఎస్సీ, ఎస్టీ లందరికీ పరికరాలను అందజేయడంలో గాని నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతీ పేదవానికి ఇల్లు అందజేయడం, ఇలా ఒకటా , రెండా చెప్పుకుంటూ పోతే కొన్ని గంటల సమయం పడుతుందన్నారు. రాజకీయాల్లో ఒకప్పటికీ ,ఇప్పటికీ చాలా మార్పు వచ్చిందని ప్రజలు కూడా పూర్తి స్థాయిలో మార్పు రావాలని ఎన్నికల సమయం బట్టి ప్రతీ రాజకీయ పార్టీ మీ ముందుకు వస్తుందని, కానీ మీరు మాత్రం ఖచ్చితంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గెలుపించుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రైతేనే మరిన్ని పరిశ్రమలు వస్తాయని, నదులు అనుసంధానం, పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని తెలిపారు.

## 16 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 16 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ప్రభుత్వం పరిహారం చెల్లించే వరకూ పోరాటం ఆగదన్నారు. అర్హులైన వారికి న్యాయం చేయించడమే తమ ఆందోళన వెనుక ఉన్న ఏకైక లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనకాపల్లి పర్యటన సందర్భంగా తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తారనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. ఎలా జరిగినా ఎవరి చేతుల మీదుగా జరిగినా రైతులకు న్యాయం జరగడమే తమకు కావాల్సినదని ఈ సందర్భంగా సీతారాం అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, సురభి హరీష్, మళ్ల రాజా, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్స్

### అభినందించిన ఆచార్యులు, విభాగాధిపతులు

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు ఆచార్య పేరి శ్రీనివాస రావు గురువారం ఉదయం ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని నుంచి ఆచార్య శ్రీనివాస రావు పదవీ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా విభాగాధిపతులు, ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు ఆచార్య శ్రీనివాస రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎస్.సుమిత్ర పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు నుంచి గురువారం ఉదయం ఆచార్య సుమిత్ర నూతన ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

# 31న మంత్రి అయ్యన్నచే ఆస్తుల పంపిణీ

## పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .. ఆర్డీవో విశ్వేశ్వరరావు

నర్సీపట్నంః ఈ నెల 31వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో ఆర్అండ్‌బి మంత్రి సిహెచ్. అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా జరిగే ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి.విశ్వేశ్వరరావు ఆదేశించారు. ఈ విషయమై గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదరణ మొదటి రెండవ విడతలో మంజూరైన ఆస్తులలో మెగా గ్రౌండింగ్ మేళాలో అందించగా మిగిలిపోయిన లబ్ధిదారులకు మంత్రి పరికరాలు, ఆస్తులను, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్ల నిర్మాణాలకు మంజూరు పత్రాలను అందజేస్తారన్నారు.

అవగాహన లోపం మూలంగా బ్యాంకు డిడిలను తీసి అందజేయలేకపోయిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. వారి చేత డిడిలను తీయించి వారికి మంజూరు అయిన ఆస్తులను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మినీ గోకులాలు మంజూరైన లబ్ధిదారులకు కూడా మంజూరు పత్రాలను అందజేస్తారని తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో గొలుగొండ, మాకవరపాలెం, నర్సీపట్నం, నాతవరం మండలాల వారీగా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. హాజరైన వారికి తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. వివిధ మండలాల్లో పథకాలు మంజూరైన లబ్ధిదారులు అందరిని సభకు తప్పక హాజరు అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ, మాకవరపాలెం మండలాల ఎంపిడిఒలు, నాలుగు మండలాల గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, ఏపిఒలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లోనూ ఉపాధి పనులు గుర్తించాలి

రోలుగుంటః మండలంలో గల అన్ని గ్రామాల్లోను జాతీయ మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని మండలశాఖ ఏపిఒ కె.సూర్యామణి వీఆర్పీలను ఆదేశించారు.

స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వీఆర్పీలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరుగుతున్న పనులు, కూలీల హాజరుపై చర్చించారు. ప్రతీ గ్రామంలోను జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు గాను కొత్త పనులకు సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. త్వరితగతిన పనులు గుర్తించి నిధులు మంజూరు చేయించుకోకుంటే నిధులు మంజూరుకు సమస్య తలెత్తుతుందన్నారు.

## జనవరి 2 నుంచి జన్మభూమి - మా ఊరు

రావికమతంః జనవరి నెల 2 నుంచి 11వ తేదీ వరకు మండలంలో 6వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాజాగా వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వపరంగా సాధించిన విజయాలు, పథకాలు, అభివృద్ధి పనులపై చర్చిస్తామన్నారు. అలాగే 2019-2024 వరకు చేపట్టబోయే పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. మండలంలో కొత్త రేషన్ కార్డులు, సామాజిక పెన్షన్లు సంబంధించి అర్హులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

## 2 నుంచి జర్నలిస్టుల క్రీడలు

- పోర్టు, రైల్వే స్టేడియంలో .. మ్యాచ్ రెండు రోజులు
- ఇండోర్‌గేమ్స్ జయప్రదం చేయాలని విజెఎఫ్ వినతి



విశాఖ సిటీః వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ - సీఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌ను జనవరి 2 నుంచి 7 వరకూ నిర్వహిస్తున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్య, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు తెలిపారు. గురువారం డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడురూ విశాఖ పోర్టు, రైల్వే స్టేడియంలు వేదికగా క్రికెట్ తదితర మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

ఫైనల్ పోటీలు జనవరి 7న నిర్వహిస్తామన్నారు. ఇండోర్ గేమ్స్, రెండు, మూడు తేదీల్లో పోర్టు స్టేడియంలో జరగనున్నట్లు వివరించారు. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల సహకారంతో నిర్వహించనున్న ఈ టోర్నీని విజయవంతం చేయాలని కోరారు. క్రికెట్ జట్లు, జాబితాలు, ఇతర పోటీల్లో పాల్గొనే జర్నలిస్టు క్రీడాకారుల వివరాలు ఈ నెల 30 లోగా విజెఎఫ్ డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు ప్రెస్ క్లబ్ మేనేజర్ రమేష్ 9951164999లో సంప్రదించవచ్చునన్నారు. విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్. నాగరాజ్ పట్నాయక్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమాశంకర బాబు, ఎన్ఎన్ఆర్‌లు మాట్లాడుతూ జర్నలిస్టుల టోర్నీని విజయవంతం చేయాలని కోరారు. జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎంఎస్ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు, మాధవరావు, గిరిబాబు, శేఖర్‌మంత్రి, వరలక్ష్మి తదితరులు పాల్గొని ట్రోఫీని ప్రదర్శించారు.

## కాలువల నిర్మాణం పనులను వేగవంతం చేయండి

### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : మాధవధార, మురళీనగర్ లలో చేపట్టిన కాలువ పనులు, రహదారి పనులను వేగవంతం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా నాలుగవ జొన్ మాధవ ధార, మురళీనగర్‌లలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మురళీనగర్ ఏపిజివిబి బ్యాంక్ భవనం వద్ద డ్రెయిన్ సమస్యను భవన యజమాని వివరించారు. సమస్య పరిష్కారానికి సహకరించాలని కమిషనర్ పేర్కొన్నారు. మాధవధార పద్మావతి ప్లాజా యజమాని స్థలం గురించి ఫిర్యాదు చేయగా ఆక్రమిత స్థలంగా గుర్తించి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ రమణమూర్తిని, ఏసిపి అమ్మాజీరావులను ఆదేశించారు. అనంతరం బాబా మార్బుల్ గ్రానైట్ ప్రక్క స్థలం వివాదం గురించి విజ్ఞప్తి చేయగా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.




## ఏబిఎం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం



నర్సీపట్నంః నర్సీపట్నం ఏబిఎం జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1ల వాలంటీర్లు గురువారం నర్సీపట్నం మండల శివారు గ్రామాలైన బుచ్చన్నపాలెం, సీతయ్యపాలెంలో ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబిఎం కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ఎ.గిరిబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పదంను అలవర్చుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల జీవన విధానం, సాంఘిక పరిస్థితులు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రామకృష్ణ, పి.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపద వనరుల కేంద్రాల నిర్మాణం పూర్తి

యలమంచిలి రూరల్ః మండలంలోని 16 పంచాయతీల్లో చేపట్టిన సంపద వనరుల కేంద్రాల నిర్మాణం పూర్తయిందని ఎంపిడిఒ సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్మీ కంపోస్టు తయారీకి వానపాములు కూడా విడుదల చేశామన్నారు. రెండు గ్రామాల్లో వర్మీ కంపోస్టును తయారు చేసి అమ్మకం కూడా చేశామన్నారు. వర్మీ కంపోస్టు తయారీ వల్ల పంచాయతీలకు ఆదాయం చేకూరుతుందని సందీప్ తెలిపారు.

## సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ సరైందే

కొయ్యూరుః మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్ సరైందేనని కొయ్యూరు ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ అన్నారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇందులో ఏవిధమైన రాజకీయ ప్రమేయం లేదని చెప్పారు. సీనియర్ అసిస్టెంట్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజాప్రతినిధులకు కనీస విలువ ఇవ్వకుండా ఇష్టమొచ్చిన రీతిలో వ్యవహరిస్తూ పాలనపరమైన వ్యవహారాల పట్ల తనదైన శైలిలో వ్యవహరించిన కారణంగానే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి జనసేన సీతారాం డిమాండ్



అనకాపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం డిమాండ్ చేశారు. ఇక్కడి నాలుగు రోడ్ల కూడలి వద్ద జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల రీలే దీక్షలకు గురువారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాలు రోడ్డున పడినా ప్రభుత్వం వారికి న్యాయం జరిగేలా చూడకపోవడం బాధాకరమన్నారు. మధ్యతరగతి ప్రజలు ఆ సంస్థ దివాళా తీయడంతో తీవ్రంగా నష్టపోయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. ఇప్పటికి మూడు రోజుల నుంచి దీక్షలు చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందు కనీసం పరామర్శించకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్యే దుర్మార్గాన్ని ప్రజలంతా ఐక్యంగా ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో పేదల ఉపాధి దెబ్బ తీసే విధంగా ఎమ్మెల్యే చర్యలు చేపట్టడం అత్యంత హేయమన్నారు. ఇకపోతే అగ్రి బాధితులకు న్యాయం జరిగే వరకూ జనసేన అండగా ఉంటుందని సీతారాం హామీ ఇచ్చారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నష్ట పరిహారం ఇవ్వకుండా భూములు లోనికి రానివ్వం

## జేసీబీసిని అడ్డుకున్న రైతన్నలు



సబ్బవరం : నష్ట పరిహారం ఇవ్వకుండా భూములులోనికి రాని వ్వమని రైతన్నలు ప్రభుత్వానికి హెచ్చరించారు. మండలం లోని మేజర్ పంచాయితీలో భాగమైన పెదనాయుడుపాలెం శివారు పెట్రోల్ బంకు దగ్గర బైపాస్ రోడ్డుకు సర్వే నెంబరు 134, 155, 160, 166, 163, 164 ఈ నెంబర్లలో రైతులు భూములు 50 సుమారు కోల్పోయారు. ప్రభుత్వం వారు నష్టపరిహారం ఇస్తామని రెండు సంవత్సరములు అయినా ఇంతవరకు రైతులకు నష్టపరిహారం అందలేదు. రైతులు పంటలు తీసుకోకుండా ఖాళీగా వుంచారు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం వస్తుందని ఇంతవరకు ఆశతో ఉన్నారు. ఇంతవరకు రైతులకు ప్రకటించలేదని అయితే హఠాత్తుగా జేసిబడితో ఈ సర్వే నెంబర్లు గల భూములులో కాంట్రాక్టరు చదును చేస్తుండగా కొటాన అప్పారావు, సబ్బవరపు సత్యన్నారాయణ(బుజ్జి) ఆధ్వర్యంలో 50మంది రైతన్నలు జేసిబిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొటాన అప్పారావు మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని లేకుంటే బైపాస్ రోడ్డును అడ్డుకుంటామని హెచ్చరించారు. ముందుగా రైతులకు ప్రకటించాలని, ఆ తరువాత ఎవరెవరి ఎన్ని సెంట్లు భూమి పోయిందో రైతులకు తెలియజేయాలని రెవెన్యూ వారిని కోరారు. రెవెన్యూ వారు రైతులు విషయంలో జాప్యం చేయరాదని కోరారు. ప్రభుత్వం స్పందించి రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్లె శ్రీనివాసరావు, గొర్లె త్రిమూర్తులు, కోరాడ శ్రీనివాసరావు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

## వంచనపై గర్జన దీక్షలో అన్నంరెడ్డి, పైలా



పరవాడ: వైయస్ అర్ కాంగ్రెస్ పార్టిఅద్వర్యంలో డీల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన వంచనపై గర్జనదీక్షలో పాల్గొన్న వైసిపి పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్, రాష్ట సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,నారాయణమూర్తి మరియు రాష్ట్రనాయకులువై.వి. సుబ్బారెడ్డి, బొత్ససత్యనారాయణ,మేకపాటి రామ్మోహన్ రెడ్డి, విజయసాయిరెడ్డి,రాజమోహన్ రెడ్డి, వరుదు కళ్యాణి తథితర్లు పాల్గొన్నారు. అనంతరము అతిథులు మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఇవ్వవల్సిందే- ప్రగతిబాట చూపవల్సిందే, హోదాకోసము పోరాడుతాము లేకపోతే తెగబడుతాము అని నినాదాలుచేసారు.ప్రత్యేకహోదా ఇవ్వవల్సినదే అని వైయస్ అర్ కాంగ్రెసుపార్టి డిమాండ్ చేసింది.

## గుజరాత్ రాష్ట్రంలో జిల్లా ఎంపిపిలు, జెడ్పీటీసీల పర్యటన



నర్సీపట్నం : గుజరాత్ రాష్ట్రంలో జిల్లాలోని ఎంపిపిలు, జెడ్పీటీసీలు చేస్తున్న పర్యటనలో భాగంగా గురువారం విశాఖ జెడ్పీచైర్ పర్సన్ లాలం భవానీ, నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, నాతవరం ఎంపిపి సన్యాసిపాత్రుడు పర్యటన చేస్తున్న విషయాలను విడుదలచేశారు.

# సింహాచలం దేవస్థానం గురించి విద్యార్థి, విద్యార్థులు తెలుసుకోవాలి

## వాగ్దేవి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.సత్యనారాయణ


ఎం.వి.రాజశేఖర్‌కు మెమోంటో అందజేస్తున్న నారాయణస్వామి

మాధవధార : సింహాచలం దేవస్థానం గురించి విద్యార్థి, విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందని అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.సత్య నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య నిర్వహించిన మహాపుణ్యక్షేత్రం సింహాచలం దేవాలయం వైభవం గూర్చి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాధవధార సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య ఇటువంటి మంచివి నిర్వహించడం ఎంతో అభినం దనీయమని అన్నారు. మాధవధార సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య నిర్వాహకులు సనపల నారాయణస్వామి మాట్లాడుతూ సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, సనపల భానుప్రకాష్, ఎంఎన్ఎల్.శైలజ, జి.వి.రమణ, ధనుంజయస్వామి, వి.సత్యనారాయణ, ఎస్.రామన్న, పి.రాం బాబు, రవీంద్రకుమార్, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు తొలగింపు

అరకులోయ : అరకులోయ మండల కేంద్రంలో గల సి.కోలని ప్రాంతం అగ్రికల్చర్ కార్యాలయం వెనకల గల అక్రమ నిర్మాణాలను స్తానిక తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తొలగించారు. ఈ నిర్మాణం పిల్లర్ దశలోనె నిర్మాణం జరిగి వుండటం వలన సమచారం తెలుసుకున్న తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది వెల్లి వెంటనే పిల్లర్ నిర్మాణాలు పడగొట్టి తొలగించారు.

# మరుగుదొడ్ల డబ్బులు స్వాహా

అరకులోయ : మండల కేంద్రంలో గల మండల అభివృధి కార్యాలయం ఆవరణలో జరిగిన ఉపాధిహామీ ప్రజవేధికలో సి.పి.ఎం రాష్ట్ర సభ్యుడు కిల్లో.సురేంద్ర మరుగుదొడ్ల డబ్బులు స్వాహా చేసిన గుత్తేదార్లు మీద చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ అధికారులకు లికిత పుర్వంగా తెలియజేయడం జరిగింది వివరాలులోకి వెలితే చిన్నలబుడు పంచాయతీ తుడుము గోడపోదోర్ గ్రామానికి బయోటాయిలెట్స్ నీర్మిస్తానని 70 మంది డబ్బులు 9,80000 రూ.లు స్వాహా చేసిన గుత్తేదారుడు ధాశరధనాయుడు పై చర్యలు ఎందుకు తీసుకోలేదు అలగే హట్టగుడ గ్రామంలో 70 మంది మరుగుదొడ్ల బిల్లులు 6,65000 రూ.లు స్వాహా చేసిన శెట్టి.వెంకట్ రావు రవీరాజుకుమార్ పై చర్యలు ఏవి సుంకరమెట్ట పంచాయతీ కిన్నె0గుడ దండబాడు సంగంవలస తోటవలస దోబురంగని గ్రామానికి చెందిన 70 మంది లబ్ధిదారుల బయోటాయిలేట్ నిర్మించకుండ 6,65000 రూ.లు స్వాహా చేసిన కాంట్రాక్ట్ కె.కనకరాజు వెంకట్ శ్రీధర్ అల్లు పై క్రిమినల్ కేసులు పెట్టాలని గిరిజన లబ్ధిదారుల డబ్బులు ఇప్పించాలి అని ఆడిషన్స్ పి.డి లచన్న కి పిర్యాదు చేశారు.రెండు పంచాయతీ పరిధిలో ఎనిమిది గ్రామంలో 210 మంది లబ్ధిదారుల డబ్బులు22,61,288 రూ.లు కాజేసి దర్జాగా రోడ్డుమీద తిరుగుతున్న గుత్తేదార్లు పైన ఇప్పటిదాక ఎందుకు చర్యలు తీసుకోలేదు గత సార్లు ఐ.టి.డి.ఎ పి.వోకి జిల్లా కలెక్టర్ కి పిర్యాదులు చేసిన పట్టింపులు లేదు జన్మభూమిలకు పిర్యాదులు చేసిన పలితం లేదు ఎ.సి.బి అధికారులకు పిర్యాదులు చేసిన పలితం లేదు ఎందుకు ఇల జరుగుతున్న ఏ అధికారులు కాని ప్రభుత్వం కాని పట్టించుకోరా ప్రభుత్వం దొంగలకు అండగా ఉంటుంది పేద గిరిజనులకు అన్యాయం చేస్తుంది ఇప్పటికైన ఈ సమస్యలు పరిస్కరించని ఎడల రాభోయే జన్మభూమి సమావేశంలో అధికారులను ప్రభుత్వన్ని నిలదీసి జన్మభూమిలు జరగకుండా అడ్డు కుంటామని ఉపాదిహామీ అధికారులకు హెచ్చరించారు.

### మైదానంలో కమ్ముకున్న పొగ మంచు

నాతవరంః మైదానంలో పొగ మంచు కమ్ముకుంటుంది. నాతవరం, గుమ్మడుగొండ, మాధవనగరం, తాండవ తదితర గ్రామాల్లో మంచు ప్రభావం అధికంగా కనిపించింది. దీంతో వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# జగన్నను రాష్ట ముఖ్యమంత్రిని చేద్దాం

## వైసీపీ సమన్వయకర్త యు.వి.రమణమూర్తిరాజు



అచ్యుతాపురం : జగన్నను రాష్ట్ర ముఖ్యమంత్రిని చేద్దాం ఆశీర్వదించడంటూ యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) ప్రజలను వేడుకున్నారు.గురువారం మండలంలోకాలనీ( పూడి),మాడుతూరు గ్రామాలలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ నవరత్నాల పతకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) ,వైసిపి జిల్లా రూరల్ యువజన అద్యక్షులు లాలం రాంబాబు, మాజీ ఎంపీపీ చేకూరి శ్రీని వాసురాజు, మండలపార్టీ అద్యక్షులు మారిశెట్టి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ లాలం వాసు ,నర్మాల కుమార్, ద్వారపురెడ్డి బాబ్జి, పిన్నంరాజు వాసు, వాసుపల్లి శ్రీనివాస రావు అదిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డులు ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## తహశీల్దార్లను ఆదేశించిన ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు



నర్సీపట్నం : రెవెన్యూ రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపరిచే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి వి. విశ్వేశ్వరరావు తహశీల్దార్లను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూధార్, మ్యుటేషన్, నోషనల్ ఖాతాలు, 22ఎ మొదలైన రికార్డులను స్వచ్చీకరణ చేసి అప్‌లోడ్ చేయాలన్నారు. పాత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి లోటుపాట్లను గుర్తించాలన్నారు. సంబంధిత ఇతర రికార్డులతో సరిపోల్చి తప్పులను సరి చేయాలన్నారు. తరువాత రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. భూమి స్వభావం, సంబంధిత డాక్యుమెంట్లు, విస్తీర్ణం, కాలాను గుణంగా వచ్చిన మార్పులను గుర్తిస్తూ ప్రస్తుత పరిస్థితిని బట్టి స్థిరీకరణ చేయాలన్నారు. భూధార్‌లో అప్లోడ్ చేసే సమయంలో రికార్డులతో పాటు అనుభవ దారుల సలహాలను కూడా తీసుకోవాలన్నారు. ఖాతాదారులను గుర్తించే క్రమంలో తిరస్కరణపై కారణాలను వివరంగా తెలియజేయవలసి ఉంటుందన్నారు. 22ఎ రికార్డును తయారుచేసే సమయంలో క్రయవిక్రయాలను, అనుభవ దారులను గుర్తించడం, ప్రభుత్వ భూమిని గుర్తించడంలో రికార్డులను మాత్రమే ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. హైకోర్టు కేసులపై తగిన వివరణ ఇచ్చి వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలను చేపట్టాలని ఆదేశించారు. కోర్టుకు స్పష్టమైన సమాధానాలను తెలియ జేయాలని, రెవెన్యూ, న్యాయ నిపుణుల సలహాలను తీసు కోవాలని సూచించారు ఈ కేసులపై తహసీల్దార్ లే పూర్తి బాధ్యత వహించాలని తెలి పారు. ఈ సమావేశంలో కార్యా లయ పరిపాలన అధికారి పి. రాము నాయుడు,వి.వి. రమణ, పి.కనకారావు, పి.అంబేద్కర్, ఎం.లక్ష్మి, రమాదేవి, వై. శ్రీనివాస్, ఎ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

2019 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

# 49వవార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం 49వవార్డు క్రాంతి నగర్‌లో 40 లక్షలు వ్యయంతో గురువారం కుంటవాలు ప్రాంతంలో సీసీరోడ్లు కాలువలు, రక్షణ గోడ జన్మభూమి కమిటీ సభ్యులు, తెదేపా వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం నీమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ముఖ్యంగా సామాన్య ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలను అందించడం ధ్యేయంగా అన్ని ప్రాంతాంలో అభివృద్ధి అనే పదం వచ్చింది అంటే తెలుగుదేశం పార్టీ అని చెప్పవచ్చు. రానున్న ఎన్నికల్లో మళ్లీ తెదేపా అధికారంలో వస్తే సామాన్య ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఇ మణికుమార్, జన్మభూమి కమిటీ, జగ్గునాయుడు, తోట రత్నం, గణేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

DOCUMENT LOST
I, Narayanamurty Narapareddy, S/O Late N. Madhusudana Rao, is the absolute owner of the property at Gandigudam Village, Visakhapatnam Mandal. The original document **No. 735/1985** dated 16-03-1985 was eaten by white ants.
Address : Plot No 15, DNo. 8-3-17, Palace Layout, Pedda Waltair, Visakhapatnam 530017
Phone : 79955 91359

DOCUMENT LOST
I, Ramakrishna Narappareddy, S/O Late N. Madhusudana Rao, is the absolute owner of the property at Gandigudam Village, Visakhapatnam Mandal. The original Document **no. 734/1985** dated 16-03-1985 was eaten by white ants.
Address : Plot No 15, DNo. 8-3-17, Palace Layout, Pedda Waltair, Visakhapatnam 530017
Phone : 79955 91359

DOCUMENT LOST
I, Ramakrishna Narappareddy, S/O Late N. Madhusudana Rao, on behalf of mother Late Narapareddy Subbayyamma was the absolute owner of the property at Gandigudam Village, Visakhapatnam Mandal. The original Document no. **733/1985** Dated 16-03-1985 was eaten by white ants.
Address : Plot No 15, DNo. 8-3-17, Palace Layout, Pedda Waltair, Visakhapatnam 530017
Phone : 79955 91359

# భవనం కూలి వెన్నుపూస విరిగిన నిరుపేద మహిళకు

# రూ.10వేలు ఆర్థిక సాయం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: భవనం సన్‌సైడ్ కూలి, వెన్నుపూస విరిగిపోయిన నిరుపేద మహిళకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నలా అండగా నిలిచారు. వైద్య ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా ఆమెకు సకాలంలో శస్త్రచికిత్స జరిగేలా తీవ్రంగా శ్రమించారు. శస్త్ర చికిత్స విజయ వంతంగా పూర్తి అయి ఆమె కోలుకోవడంతో ఆ నిరుపేద కుటుంబం కళ్లల్లో సంతోషం వెల్లి వెరిసింది. ప్రమాదానికి కారణ మైన భవనాన్ని కూల్చివేయాలని అధికారులకు ఆదేశించారు. శిథిలమైన ఇళ్లను కూల్చివేసి కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్ మత్స్యకార నాయకుడు జంపన్న త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే వాసుపల్లి రూ.10వేలు ఆర్థిక సాయం**

సీనియర్ మత్స్యకార నాయకుడు జంపన్న త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. గుండె నొప్పితో ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హుటాహుటీన ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందిచాలని కోరారు. తక్షణ సాయంగా రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఆందోళన చెందవద్దని, అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**నోటీసు**
**విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**OS. 243/12**
**అంబటి అనూరాధ ...పిటీషనరు/వాది**
**మునగపాక బాపునాయుడు etc. ...రెస్పాండెంట్లు**
**R5) అంబటి అప్పలకొండ**
**W/o. లేటు బాపునాయుడు**
**S.కోట గ్రామం & మం॥**
**విజయనగరం జిల్లా**
**R6) అంబటి వెంకటస్వామి**
**S/o.లేటు బాపునాయుడు**
**- Rest ditto -**
**R7) సనివాడ సూరి దేముడు**
**S/o. గణపతి - Rest ditto -**
పై నెంబరు గల దావాలో వాది మిమ్ములను పై దావాలో చేర్చుటకు గాను పిటిషను దాఖలు చేసినందున, **తేది 02-01-2019న ఉ॥ 10.30 గం॥కు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని సదరు కోర్టులో హాజరు అయి, మీ వాదన తెలుపవలసిందిగా కోరడమైనది.
**CH.RAMBABU**
**Advocate**
**Vizianagaram.**

**మహారాజశ్రీ విజయనగరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**OS 84/2018**
**Between :**
**గోరుగుంతల రాధ ...వాది**
**And :**
**అక్కుభుక్తల మాలతి వగైరా ...ప్రతివాది**
**నోటీసు**
**D1 శ్రీమతి అక్కుభుక్తల మాలతి W/o. లేటు త్రినాథరావు,**
**R/o Door No: 19-9-54, అయ్యకోనేరు దక్షిణ గేటు,**
**విజయనగరం టౌను మరియు జిల్లా.**
**D2 శ్రీ అక్కుభుక్తల ఈశ్వర్ S/o. లేటు త్రినాథరావు**
**- Rest ditto-**
పై నెంబరు దావాలో వాదిగారు ప్రతివాదులపైన ప్రాంసరీ నోటు బాకీ సొమ్ము నిమిత్తం దావా దాఖల చేసి శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను కాలయాపన చేయుచున్నందున మీ పై కోర్టులో **తేది.31-12-2018న ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి మీ వాదన తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడ మగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**శ్రీ కంటుభుక్త శ్రీనివాసరావు**
**అడ్వకేటు**
**నెల్లిమర్ల**
**విజయనగరం**
**Cell No: 9440282934**

# హెలికాన్ టైమ్స్‌లో 31న సన్‌బర్న్ మ్యూజిక్ ఫెస్టివల్



కాకినాడ: అంతర్జాతీయంగా పేరుగాంచిన సన్‌బర్న్ మ్యూజిక్ ఫెస్టివల్‌ను ఈనెల 31న కాకినాడ హెలికాన్‌టైమ్స్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.రాహుల్ కిరణ్ తెలిపారు. ప్రపంచంలోనే సన్‌బర్న్ మ్యూజిక్ ఫెస్టివల్ మూడవ స్థానంలో నిలిచిందన్నారు.ఈ మ్యూజిక్ పెస్టివల్ నూతన సంవత్సర ఆహ్వాన వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రపథమంగా కాకినాడలో నిర్వహించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలలో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఆస్ట్రేలియన్ ఫిమేల్ డిజే మీరా పాల్గొంటారన్నారు.అలాగే రాక్ బాండ్ మరియు స్టార్ డిజెలు చిన్నారులకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కుటుంబాలకు,విఐపిలకు,చిన్నారుల కోసం ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసి గట్టి భధ్రతల మధ్య ఏవిధమైన అంతరాయం కలుగ కుండా కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ కో-ఆర్డినేటర్ శ్యామ్ మాట్లాడుతూ టిక్కెట్లబుకింగ్ కొరకు 'బుక్‌మైషో' 7777877238,9959394333 నెంబర్లను సంప్రదించాలన్నారు.ఎర్లీబడ్ పాస్‌లు అవకాశం కలదన్నారు.

విద్యార్ధులకు ప్రత్యేక రాయితీ కలదని ప్రతి ఒక్కరూ సన్‌బర్న్ మ్యూజిక్ ఫెస్టివల్‌లో పాల్గొనాలని కోరారు.హెలికాన్ టైమ్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ తమ క్లబ్‌లో సన్‌బర్న్ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు.

## నేటి నుంచి అవంతిలో వైజ్ఞానిక వేడుకలు

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో జ్ఞాన2కె 18 జాతీయ స్థాయి వైజ్ఞానిక వేడుకలు ఈ రోజు రేపు శుక్ర,శని రోజుల్లో ప్రారంభం కానున్నాయని ఈ కార్యక్రమం కు ముఖ్య అతిదిగా విశాఖ స్టీల్ ప్లాంట్ చైర్మన్ పదోష్ కుమార్ రోత్, విశాఖ గంగవరం పోర్ట్ సి.ఇ. ఓ.ఎన్.సాంభశివరావు, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సి.ఇ.ఓ పాత్రో ,అనేకల జాతీయ విద్యాసంస్థ ల ఆచార్యులు పాల్గొంటారని,ఈ సదస్సుల ద్వారా విద్యా సంస్థలకు పరిశ్రమలకు ,మద్య వున్న దూరాన్ని తగ్గించి,విద్యార్ధులకు జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు నెలకొల్పుటకు సాంకేతిక,వైజ్ఞానిక,నైపుణ్యాన్ని పెంపొందించుటకు ఎంత గానో దోహద పడుతుందని అవంతీ విద్యాసంస్థల చైర్మన్ మరియు అనకాపల్లి ఎం.పి.ముత్తంశెట్టి. శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్ వి.గణేష్,జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎమ్ ప్రియాంక,ఎం.డి శ్రావణ కుమార్,వైస్ ప్రిసిడేంట్ ఎం.నంధిష్ డైరెక్టర్ లు ఎ,చంద్రశేఖర్,వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

భీమునిపట్నం: తగరపువలస డివిజన్ లో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 11,12 వార్డు లలో డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 11వవార్డు మాజీ కౌన్సిలర్ పిట్ట వెంకటరావు, రమణ, త్రినాథ్ రెడ్డి,ఆర్ సత్య, టీడీపీ నాయకులు కోసూరి రాంబాబు, తమ్మిన సూరిబాబు, కొప్పలకృష్ణ, మాదాబత్తుల త్రినాథ్,తమ్మిన సూరిబాబు, ఇప్పాక గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం పంపిణీ



యానాంః ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబ సభ్యులకు సావిత్రి నగర్ యూత్ కమిటీ సభ్యులు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. గురువారం ఉదయం సావిత్రినగర్‌లో సంఘటన ప్రదేశంలో నలుగురు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. మంగళవారం రాత్రి గ్యాస్ సిలెండర్ పేలి తాటాకిల్లు దగ్ధమైన ఘటనలో ఇప్పటికే ప్రభుత్వ పరంగానూ, అగ్నికుల క్షత్రియ సేవా సంఘం తరపున బియ్యం పంపిణీ చేసిన విషయం విదితమే.

## సత్యదేవున్ని దర్శించిన జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామాన.రాంబాబు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నామాన.రాంబాబు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు చేసారు.వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు. ఘన స్వాగతం పలికారు.దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేశారు.అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదమును,జపికను అందజేశారు.

ఈ కార్యకార్యక్రమం దేవస్థానం పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు,టౌన్ టీడీపీ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, రాజాల.చిట్టిబాబు, పలివెల.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు చుక్కల మందులు తప్పనిసరి

తాళ్లరేవుః క్షేత్రస్థాయిలో మాతా శిశు మరణాలు లేకుండా వైద్య సేవలందించాలని తాళ్లరేవు పిహెచ్‌సి వైద్యాధికారి జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఫిబ్రవరి 3న పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రెండు నెలల వయసు కలిగిన చిన్నారుల వివరాలను సేవకరించాలన్నారు.

మండలంలో ఆరోగ్య ఉప కేంద్రాలలో 7 వేల మంది పిల్లలకు పోలియో చుక్కల మందులు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి నుంచి 11 వరకు జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో వైద్య శిబిరాల ఏర్పాటుకు మందులు, సిబ్బందిని సిద్ధం చేసినట్లు తెలిపారు.

## సత్యదేవుని హుండీ ఆదాయము
# 16 రోజులకు రూ.56.76లక్షలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు గురువారం నిర్వహించారు. గడచిన16 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ56,76,891./-( యాభై ఆరు లక్షల, డభై ఆరు వేల,ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు) రాగా బంగారం 58 గ్రాములు,వెండి 530 గ్రాములు,యుఎస్ఏ కరెన్సీ 199 డాలర్లు,క్వార్టర్ సెంట్రల్ బ్యాంకు 100 రియాల్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్10 దిర్హామ్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక 20 రూపాయలు,సింగపూర్ 13 డాలర్లు,ఆస్ట్రేలియా 5 డాలర్లు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్ 100 బేసియా,సౌదీ అరేబియన్ మౌంట్రీ ఏజెన్సీ 3 రియాల్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కొవైట్ 20 దినార్ మరియు ఇతర విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి.అదేవిధంగా రద్దయిన కరెన్సీ రూ.15,000/-లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర, చైర్మెన్ ఐవి.రోహిత్, ఏసి.ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు,పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది, పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్ ఆర్.కాంగ్రెస్ పార్టీ లోకి 300మంది చేరిక



భీమునిపట్నం భీమిలి నియోజకవర్గం జీ.వి.ఎం.సి నాలుగవ వార్డు మారికవలస గ్రామంలో వార్డు నాయకులు జే.ఎస్.రెడ్డి .ముచ్చి.రామారావు, వీరి ఆధ్వర్యంలో సుమారు 300 మంది వై.ఎస్ ఆర్.కాంగ్రెస్ పార్టీ లోకి నియోజకవర్గం సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల, విశాఖ పార్లమెంటు అధ్యక్షులు తైనాల విజయకుమార్ సమక్షం లో వై.సి.పి.కండువా వేసుకొని పార్ట్ లో జాయిన్ అయ్యారు. డ్వాక్రా మహిళలు విజయనిర్మల దృష్టికి స్థానిక సమస్యలు కోసం అలాగే సానిటరీ సమస్య అతి ఎక్కువుగా ఉంది.. డ్వాక్రా లో రావాల్సిన రాయితీలు కాని డ్వాక్రా రుణమాపిలను కూడ ఈ రోజు వరకు మాఫి అవ్వలేదని పలు సమస్యలు పై వినతిపత్రం విజయనిర్మల కి అందజేశారు. తైనాల విజయకుమార్,, మాట్లాడుతూ రానున్నది రాజన్న రాజ్యం కాబట్టి మీకు ఏటువంటి సమస్యలు ఉండవని అన్నారు. నేను లోకల్ కాబట్టి మీకు ఎలాంటి సమస్య వుండదని .మీ సమస్యలు కి వెంటనే పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు.

అక్కరమాని విజయనిర్మల సమన్వయ కర్త మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు తో మన సమస్యలు తీరుతాయని.అన్నారు ..మోసం దగ చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం కి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పట్టణ అద్యక్షులు ఎ,వెంకటరావు,వార్డ్ అద్యక్షులు గాదే.రోశి రెడ్డి,నియోజక వర్గ బూత్ కన్వినర్ రాజ్ కుమార్,జిల్లా కార్యదర్శి శివశంకర్ రెడ్డి,గుమ్మడి మధు, బోయి. సూరి రెడ్డి, నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమిలి టి.డి.పి డివిజన్ కమిటీ సమావేశం



భీమునిపట్నం: స్థానిక మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో లక్ష్మీవారం తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ సమావేశం అధ్యక్ష కార్యదర్శులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్రకుమార్ ఆద్వర్యంలో జరిగింది. ఈ సంధర్భంగా డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీష్టాత్మకముగా చేపడుతున్న అన్న క్యాశీటీన్ ను భీమిలి డివిజన్ లో ఏర్పాటు చేసిన క్యాశీటీన్ ను ఈ రోజు అనగా శుక్రవారం మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్పలు ప్రారంభిస్తారని తెలియజేశారు. భీమిలి నియోజకవర్గశీ లో ఉన్న అన్నక్యాశీ టీన్ లకు మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు,గంటా నారాయణ మ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి పేదలకు మూడు పూటలా ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేయబడుతుందని, జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జనవరి 2వ తారీకు నుండి రాష్ట్ర మంతటా జరుగుతాదని ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టి.డి. పి సభ్యత్వాలను అందరూ చేయించుకోవాలని, వంద రూపాయులు చెల్లిస్తే రెండు సంవత్సరాలు కి బీమా సౌకర్యం ఉందని చెప్పారు.

ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, గూడుపు రాజు, గండిబోయిన పాలిరాజు, జలమడుగుల మురళి, ఊళ్ళ దుర్గారావు, సంకురుబోతు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన మాజీ మంత్రి పైడికొండల.మాణిక్యాలరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం మాజీ దేవాదాయశాఖ మంత్రి శ్రీ పైడికొండల.మాణిక్యాలరావు సత్యదేవున్ని దర్శించి,ప్రత్యేక పూజలు చేసారు. వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేయగా ఈవో ఎమ్.జితేంద్ర స్వామివారి ప్రసాదమును,జపికను అందజేశారు.ఈ కార్య క్రమంలో పిఆర్వో తులా.రాముడు,ఆలయ సూపరింటెండెంట్ బలువు,సత్య శ్రీనివాస్, అనకాపల్లి.ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# చిట్టివలస జూట్‌మిల్లు యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం లాలూచీ పడి కార్మికవర్గానికి తీరని ద్రోహం

విశాఖపట్నం: చిట్టివలస జ్యూట్‌మిల్లు మూతబడి సుమారు 10సంవత్సరాలు కావస్తోంది. చిట్టివలస జూట్‌మిల్లు లాకౌట్ చట్టవ్యతిరేకమని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెం.1265 జారీ చేసింది. కార్మికులను 2012 నాటికి 190 కోట్లు జీతాలు చెల్లించాలని, జీతాల చెల్లింపునకు కోర్టు తీర్పు ఇచ్చింది. కంపెనీ ఆస్తుల్ని కూడా అటాచ్ పెట్టింది. యాజమాన్యం కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నది. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ ప్రకారం కార్మికులకు న్యాయం చేయాలి. కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ, యాజమాన్యం ఢిల్లీలో మంతనాలు చేసారు. సిఐటియు మినహా ఇతర కార్మిక సంఘాలను ఒప్పించి సుమారు 3 మాసాలు జీతాలు మాత్రమే చెల్లించి కార్మికులందరికి సెటిల్‌మెంట్ చేయడానికి నిర్ణయించుకున్నారు. కార్మికులకు సెటిల్‌మెంట్ తర్వాత యాజమాన్యం కంపెనీ స్థలం 70 ఎకరాలు ( బంతి ఆట మైదానంతో సహా) అమ్ముకోవడానికి రంగం సిద్దం చేస్తోంది. ఈ భూముల్లో కార్మిక మంత్రి, స్థానిక మంత్రికి వాటా ఉన్నదని సమాచారం వుంది. పై పద్దతుల్లో ఒప్పందం చేసుకోవడానికి తేది.27-12-2018న సర్క్యూట్ హౌస్‌లో సమావేశం నిర్ణయించి వాయిదా వేశారు. కార్మిక సంఘాల్లోని కొంతమంది నాయకులతో ఇప్పటికే మంతనాలు పూర్తి చేశారు. కార్మిక సంఘాలో కూడా కొంతమంది బ్రోకర్లుగా మారి కార్మికులను ద్రోహం చేస్తున్నారు. కొద్ది నెలల జీతాలతో 20 సం॥లుపైగా సర్వీసులున్నా కార్మికులు సహా, ఇంకా సర్వీసులోఉన్న 2200 మంది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుంది. రిటైర్ అయిన వారికి కూడా సగటున ప్రతి కార్మికుడికి 3.5 లక్షల రూపాయలు కార్మికులకు రావాల్సిన డబ్బులు రాకుండా ఒప్పందం తీరని ద్రోహం చేస్తుంది. నాయకులు అంగీకరించినంత మాత్రన ఈ ఒప్పందం చెల్లదు. ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి 1924లో ఏర్పడిన చిట్టివలస జూట్‌మిల్లు కార్మిక పోరాటాలకు ప్రసిదిగాంచింది. బ్రిటీష్ పోలీసుల కాల్పులను కూడా ఎదుర్కొని కార్మిక హక్కులు సాధించిన చరిత్ర వుంది. దేశాధ్యక్షులుగా చేసిన వి.వి.గిరి ఈ మిల్లు యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పని చేశారు. ఈ పరిశ్రమను కాపాడుకోవల్సిన బాధ్యత కార్మికవర్గానిది ప్రజలది. కంపెనీ మూసివేయడానికి ప్రభుత్వానికి, కొంత మంది కార్మిక నాయకులకు ఎవరు అధికారం ఇచ్చారు? కార్మికుల ఆమోదంలేకుండా ప్రభుత్వం ఎలా ఒప్పందం చేస్తారు? ఆ ఒప్పందానికి ఎటువంటి విలువ ఉండదని సిఐటియు సవాల్ చేస్తున్నది. భారతదేశంలోనే తక్కువ పెట్టుబడితో ఎక్కువమంది పనిచేసే పరిశ్రమ జూట్ పరిశ్రమ. జూట్‌మిల్లు లాభాలో వున్నా యాజమాన్యం మధ్య తగదాలతో ఈ కంపెనీ మూసివేయడానికి మూలకారణం యాజమాన్యమే. కడుపుమాడితే కార్మికులు కాళ్ళ దగ్గరకు వస్తారనే దుర్మార్గపు ఆలోచనలో వుంది. ఇప్పుడు భూములు అమ్ముకొని కార్మికవర్గానికి ద్రోహం చేయడానికి పూనుకుంటుంది. కార్మికుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం కార్మికవర్గానికి ద్రోహం చేయడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ జిల్లాలోనే అనకాపల్లి తుంపాల ఫ్యాక్టరీని తెరిపించడానికి జి.ఓ జారీ చేసి 31 కోట్లు ఇవ్వడానికి ఆమోదించింది. కార్మికులకు ఇప్పటికి 250 మందికి 12 కోట్లు బకాయి కూడా చెల్లించింది. మంత్రి గారు ప్రాతినిద్యం వహిస్తున్న చిట్టివలసలో ఇదే పద్దతిలో ఎందుకు అనుసరించలేదు. యాజమాన్యంతో లాలూచీకి ఇదే నిదర్శనం. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం మిల్లును స్వాధీనం చేసుకొని నడిపించాలి. 5 వేల కుటుంబాలకు కాపాడానికి రాష్ట్ర ప్రభుత్వం జూట్‌మిల్‌ను స్వాధీనం చేసుకోవడమే సరైన పరిష్కారం. చట్టాలు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యానికి లొంగిపోతే చరిత్ర క్షమించదు. కార్మికుల బకాయిలు కోర్టుతీర్పు ప్రకారం 2012 వరకు కాకుండా 5 సం॥ల వరకు కూడా రూ.450 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించాలి. లేనియెడల జూట్‌మిల్ తెరిచే వరకు పోరాడేందుకు కార్మికవర్గం సన్నద్దం కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## రాష్ట్ర హెూదా ఆందోళనలో ప్రతిపక్షాలు పాల్గొనాలి

యానాంః పుదుచ్చేరికి రాష్ట్ర ప్రతిపత్తి కోరుతూ జనవరి 4వ తేదీన ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అఖిలపక్ష కూటమి చేపట్టబోయే ఆందోళనలో ప్రతిపక్ష పార్టీలు పాల్గొనాలని ముఖ్యమంత్రి వి. నారాయణసామి పిలుపునిచ్చారు. పుదుచ్చేరిలోని ప్రతిపక్ష పార్టీలైన ఎన్ఆర్ కాంగ్రెస్, అన్నా డీఎంకె పార్టీలకు ఆహ్వానాలు పంపినట్లు ప్రజాపనుల శాఖ మంత్రి ఎ. నమశ్శివాయంతో కలిసి నిర్వహించిన సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కమ్యూనిస్టు పార్టీలు మొదలుకొని 21 పార్టీలు రాష్ట్ర హెూదా ఆందోళనలో పాల్గొనేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయన్నారు. 90 శాతం మంది పుదుచ్చేరి ప్రజలు రాష్ట్ర ప్రతిపత్తిపై సుముఖంగా ఉన్నారని, రాష్ట్ర హెూదా వస్తే సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి నిర్ణయాలు స్వతంత్రంగా తీసుకునేందుకు వీలౌతుందన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం పుదుచ్చేరికి నిధులివ్వకుండా ప్రతిపాదనలన్నీ తిరస్కరిస్తోందన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి పాలన సజావుగా సాగకుండా అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆమెను కేంద్రం రీకాల్ చేయాలన్నది జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ఆందోళనలో రెండో డిమాండ్ అని సీఎం నారాయణ సామి ప్రకటించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటరీ పార్టీల నాయకులను కలిసి తమ ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కోరతామని తెలిపారు.

# హస్త కళా వైభవ ప్రతీక సరస్ డ్వాక్రా బజార్

## - కళ్లను కట్టి పడేస్తున్న హస్త కళా రూపాలు

## - విశేషంగా ఆదరిస్తున్న విశాఖ వాసులు










విశాఖపట్నం: స్థానిక ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌కు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. స్వయం సహాయక బృందాల సభ్యులు తయారు చేసిన హస్తకళారూపాలు ఇక్కడ కొలువుతీరాయి. వీటిని కొలుగోలు చేయడానికి విశాఖ వాసులు అమితాసక్తి చూపుతున్నారు.

**కళా వైభవం.....**

హర్యానా, తెలంగాణాకు చెందిన లెదర్ బ్యాగులు, జూట్ బ్యాగులు, జార్ఖండ్ దుస్తులు, చిత్తూరుకు చెందిన వేపచెక్క బొమ్మలు, కేరళ కొబ్బరి నూనెలు, అరటి చిప్స్, హల్వా, సుగంధ ద్రవ్యాలు, మహారాష్ట్ర నుంచి తెచ్చిన మహిళల దుస్తులు, కాశ్మీర్ చీరలు, షాల్స్, డ్రస్ మెటీరియల్స్, ఉత్తరప్రదేశ్ చొక్కాలు, ఒరిస్సా లేస్ కళారూపాలు, మేఘాలయ చొక్కాలు, కుర్తాలు, మధ్యప్రదేశ్ చిత్రకారుని వాటర్ పెయింటింగ్స్, ఛత్తీస్‌ఘడ్ బొమ్మలు, చెక్కవస్తువులు, వెస్ట్ బెంగాల్ కళాకారుల కాగితం పుష్పాలు, అస్సాం కాటన్, సిల్క్ చీరలు, డిల్లీ ఆభరణాలు, ఒరిస్సా కర్రవస్తువులు, కళారూపాలు , కేరళ వెదురు రూపాలు, అస్సాం వెదురు వస్తువులు, గోల్డెన్‌గ్రాస్‌తో చేసిన వస్తువులు, ఉడెన్ గ్రాస్‌తో తయారు చేసిన వస్తువులు, గడ్డితో తయారు చేసిన పర్సులు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నాయి.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు......**

చిన్నారులతో కలసి గడపడానికి ప్రతీరోజు సాయంత్రం ప్రత్యేక వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంటిల్లిపాది విచ్చేసి ఆనందంగా గడిపే వేదికగా ఇది నిలుస్తుంది. గురువారం సాయంత్రం భవ్య బృందం సాంస్కృతిక నృత్యాలు, ఎం.ఎస్ ఆర్ నాయుడు డొనాల్డ్ డక్ షో, స్వరతరంగం లలిత సంగీతం అలరించాయి. సాంస్కృతిక వేదికపై నిత్యం జరుగుతున్న కార్యక్రమాలను తిలకించడానికి పెద్దసంఖ్యలో నగర వాసులు తరలి రావడం జరుగుతోంది.

విక్రయాలు ఆశాజనకం....

వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన స్వయం సహాయక బృందాల సభ్యులు వివిధ ఉత్పత్తులను ఇక్కడ కొలువుతీరాయి. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జనవరి 3వ తేదీ వరకు సరస్ డ్వాక్రాబజార్ జరగనుంది. దేశం నలుమూలల నుంచి 450 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు దీనిలో పాల్గొంటున్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 360కుపైగా స్టాల్స్‌లో జనవరి 3వ తేదీ వరకు వస్త్ర, హస్తకళ, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలు జరుపుతారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవర్టీ(సెర్ప్) ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

# విద్యార్థులచే దోమల నివారణా చర్యలపై అవగాహన



రావులపాలెం: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అందరికీ ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించాలని ఎమ్‌పిడిఓ పి. జగదాంబ అన్నారు. గురువారం గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ పి. జగదాంబ, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. మాధవరావు, కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డిల అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 విద్యార్థులు రావులపాలెంలో స్పెషల్ క్యాంప్ నిర్వహించి లెట్రిన్ గొట్టాలకు నెట్‌లు కట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం గ్రామ పంచాయితీ సహకారంతో కళాశాల ఎస్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో తిరుగుతూ పారిశుద్యంపై అవగాహన కల్పిస్తూ, దోమల నివారణకు తీసుకోవలసిన పలు సూచనలు చేస్తూ అవకాశం ఉన్నంత వరకు గ్రామంలో ఇళ్ళకు విద్యా వాలంటీర్లచే లెట్రిన్ గొట్టాలకు నెట్‌లు కట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి ఎల్. దుర్గా ప్రసాద్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఓ డి. మోహన్, వి. వెంకటరెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ మాదిరి ఏర్పాటుకు సన్నాహాలు

## వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాంః ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా నిర్మించేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు గురువారం ఆలయాన్ని సందర్శించి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 9 కోట్ల రూపాయలు మంజూరు చేయించినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ఆలయంలో కమిటీ సభ్యులతో చర్చించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన నమూనా, టీటీడీ అర్చకుల సూచనల మేరకు ఎప్పుడు పనులు చేపట్టాలనేదానిపై రాష్ట్ర ప్రభుత్వానికి, ఎండోమెంట్ కమిటీకి తెలియజేయవలసిన అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కాపగంటి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు గంధం శంకరరావు, కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు, కోశాధికారి కాదా వెంకటేస్వరరావు, సభ్యుడు కొంకెపూడి గాంధీ, మల్లాడి విష్ణుమూర్తి, ఆలయ అర్చకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూలుక్స్ సేవలు అభినందనీయం



రావులపాలెం: సమాజ సేవలో తనకంటూ సస్థిరమైన స్థానాన్ని సంపాదించి మానవ సేవయే మాధవ సేవగా భావించి పలు సేవాకార్యక్రమాలు చేస్తున్న న్యూలుక్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు జి. యమున అని శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం న్యూలుక్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తనకుమారుడు సాయి శ్రీవాస్ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్య అతిధులుగా శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, జనసేన నాయకులు బండారు శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ముందుగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, వేలాది మంది పేదల నడుమ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భముగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదలకు నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆదుకుంటున్న అధ్యక్షురాలు సేవలు అభినందనీయమని, మాటల్లో చెప్పలేనివని కొనియాడారు. అనంతరం 2 వేల మంది పేదలకు, వృద్ధులకు, బడుగు బలహీన వర్గాలకు, హెచ్ఐవి బాదితులకు నిత్యావసర వస్తువులు ఆయన చేతులమీదుగా పంపిణీ చేసారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, విక్టరి వెంకటరెడ్డి, సిఆర్‌సి అధ్యక్ష, కార్యదర్శులు మల్లిడి కనికిరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి, ఛాంబర్ మాజీ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, మాజీ ఏఎమ్‌సి చైర్మన్ బండారు సత్తిబాబు, గుత్తుల పట్టాభిరామారావు, కుడుపూడి శ్రీనివాస్, పెచ్చెట్టి చిన్నారావు, మాజీ సిఆర్‌సి అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ, అంజిరెడ్డి బ్రదర్స్, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధిక సంఖ్యలో వృద్ధులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘం తరపున మర్యాద పూర్వకంగా వెళ్తే కండువా వేశారు

## - ఊపిరి ఉన్నంతవరకు వైస్సార్సీపీలోనే..

## - సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగి వెంకటేసులు



అనంతపురం: సంచార జాతుల సంఘం నాయకులు అందరూ మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ ను కలవడానికి వారితో నేను వెళ్తే కేశవ్ టీడీపీ కండువా వేశారని అంతే తప్ప తాను తెలుగుదేశం పార్టీలో చేరలేదని సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు , వైస్సార్సీపీ నేత జోగి వెంకటేసులు స్పష్టం చేశారు.తాను ఊపిరి వున్నంతకాలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడేది లేదన్నారు.గురువారం స్థానిక వైస్సార్సీపీ కార్యాలయంలో జోగి వెంకటేసులు తన సంఘం నాయకులు పక్కిరప్ప, సుబ్బయ్య, మహేంద్ర, శ్రీరాములు నాగేంద్ర తదితర వారితో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. తాను టీడీపీలో చేరినట్లు ప్రచారం కావడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.జనవరిలో సంచార జాతుల రాష్ట్ర మహాసభ నిర్వహించ తలపెట్టమన్నారు. ఇందుకోసం ఎంబిసి చైర్మన్ కాకి గోవిందరెడ్డి, తమ నాయకులు కలిసి బుధవారం కేశవ్ ను ఆహ్వానించేందుకు వెళ్లామన్నారు. కానీ అనుకోకుండా ఎమ్మెల్సీ కేశవ వారి పార్టీ కండువా కప్పారని వాపోయారు. ఆ సంఘటనతో నిర్ఘతా పోయిన తాను పెద్దలు కావడంతో గౌరవంతో ఏమి మాట్లాడలేక పోయానని పేర్కొన్నారు. ఆసమయంలో తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో వారు పోస్ట్ చేసారని, ఇది వివిధ పత్రికలలో రావడం జరిగిందని అన్నారు.అందుకే ఈ ప్రెస్ మీట్ పెట్టమన్నారు.తాను కానీ తన అనుచరులు కానీ వైస్సార్సీపీ ని వీడే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నాయకత్వంలో తమ జాతుల అభివృద్ధికి ,రిజర్వేషన్ల కొరకు పోరాటం చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో చంద్ర, వన్నూర్ స్వామి, చిన్న అంజినప్ప, వెంకటేష్, మణి కుమార్, ప్రణయ్, రామకృష్ణ, మాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తుంగభద్ర నదీ బోర్డు సమావేశం

## ఆధునీకరణ పనులు పూర్తి కావాలి

హైదరాబాద్: తుంగభద్ర నదీ బోర్డు సమావేశం ముగిసింది. నదీ జలాల కేటాయింపుపై కర్ణాటక, తెలంగాణ, ఏపీకి సంబంధించిన అన్ని అంశాలపై చర్చించారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడిక పెరిగినందున 40 టీఎంసీల సామర్థ్యంతో కొత్త జలాశయం నిర్మించినట్లు బోర్డు ఛైర్మన్ రంగారెడ్డి తెలిపారు. దీనిపై తెలంగాణ, ఏపీ అభిప్రాయాలు కోరినట్లు తెలిపారు.

కర్ణాటక ప్రత్యామ్నాయ ప్రతిపాదనలపై ప్రభుత్వ స్థాయిలోనూ చర్చించాల్సి ఉంటుందని తెలంగాణ ఈఎన్‌సీ మురళీధర్ చెప్పారు. ఆర్డీఎస్ ఆధునీకరణ పనులు పూర్తయిన తర్వాతే దాన్ని బోర్డు పరిధిలోకి తీసుకెళ్లాలని బోర్డును కోరినట్లు తెలిపారు.

# ట్రిపుల్ తలాక్ బిల్లుపై లోక్‌సభలో వాడీవేడి చర్చ

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ట్రిపుల్ తలాక్ బిల్లుపై గురువారం లోక్‌సభలో వాడీవేడి చర్చ జరుగుతోంది. గురువారం రెండుసార్లు సభ వాయిదా అనంతరం మధ్యాహ్నం 2గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభం కాగానే కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఈ బిల్లును ప్రవేశ పెట్టి చర్చను ప్రారంభించారు. ఈ బిల్లు ఏ కులానికీ, మతానికి, విశ్వాసానికి వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. ఇది మైనారిటీ మహిళల హక్కు, వారి న్యాయానికి సంబంధించినదని పేర్కొన్నారు. బిల్లుపై చర్చకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పలు దేశాలు ఈ బిల్లును రద్దు చేశాయన్నారు. బిల్లులో అభ్యంతరాలు ఉంటే పరిశీలిస్తామని ఆయన సభకు తెలిపారు.

అంతకముందు కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు ట్రిపుల్ తలాక్ బిల్లుపై చర్చకు అభ్యంతరం తెలిపాయి. ఈ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరాయి. దీంతో సభలో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. ట్రిపుల్ తలాక్ బిల్లు చాలా ముఖ్యమైనదని, రాజ్యాంగపరమైన అంశాలతో కూడుకున్నందున దానిపై అధ్యయనం చేయాల్సి ఉందని లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగంలోని 13 (2), 14, 15, 21, 29 అధికరణల ఉల్లంఘన జరుగుతోందని, ఒక మతానికి సంబంధించిన విషయంలో కేంద్రం జోక్యం చేసుకొని చట్టం చేయడం ఎంతవరకు సరైనదని తేల్చాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అందుకే ఈ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపాలని ఆయన కోరారు. జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపాలన్నదే విపక్షాల అందరి అభిప్రాయమని తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు సందీప్ బందోపాధ్యాయ తెలిపారు.

ఎవరినీ సంప్రదించలేదు?: అసదుద్దీన్

ఈ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం ఎవరినీ సంప్రదించలేదని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ప్రజలు, ప్రతిపక్షాలు.. ఎవరినీ పరిగణనలోకి తీసుకోలేదని ఆక్షేపించారు.

# ఏప్రిల్1 నుంచి అన్ని వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు ఉండాల్సిందే!

న్యూదిల్లీ: వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని వాహనాలకు ట్యాంపర్ ప్రూఫ్ హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ కలిగిన నంబర్ ప్లేట్లు (హెచ్ఎస్ఆర్‌పీ) ఉండాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది.

ఏప్రిల్ 1, 2019 తర్వాత అన్ని వాహనాలు హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్లు కలిగి ఉండాలి. అవసరమైతే వాటిపై తప్పనిసరిగా అధికారిక హోలోగ్రామ్ కలిగిన స్టిక్కర్ సైతం ఉండాలి. వాహన తయారీదారులందరూ ఈ విషయాన్ని తమ డీలర్లకు తెలియజేయాలి అని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 చట్టంలోని, హెచ్ఎస్ఆర్‌పీ ఆర్డర్స్ 2001 సవరించడం ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులు/ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, జూన్ 5, 2018న జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని గడ్కరీ చెప్పారు.

## ఏపీ సచివాలయ భవనాల నిర్మాణం
# 2వ ఘట్టానికి శ్రీకారం



అమరావతి: ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో ముఖ్య ఘట్టానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ సచివాలయ భవనాల నిర్మాణానికి ఉద్దేశించిన రాఫ్ట్ ఫౌండేషన్‌ను కాంక్రీట్‌తో నింపే కార్యక్రమాన్ని రాయపూడి-కొండమరాజుపాలెం వద్ద సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఏకబిగిన మూడున్నర రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. సచివాలయ, విభాగాధిపతుల కార్యాలయాలను అయిదు టవర్లుగా నిర్మిస్తున్నారు.

ఇందులో రెండో భవన పునాది పనులకు చంద్రబాబు గురువారం శంకుస్థాపన చేశారు. రాఫ్ట్ ఫౌండేషన్ మాస్ కాంక్రీట్ విధానంలో పునాది వేస్తున్నారు. 13 అడుగుల లోతు, 12 వేల క్యూబిక్ మీటర్ల మేర ఫౌండేషన్‌కు ఏర్పాట్లు చేశారు.

69.8లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఐదు టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. 40 అంతస్థులతో నాలుగు, 50 అంతస్థులతో ఒక భవన నిర్మాణం పూర్తి చేస్తారు. ఈ ఐదు సచివాలయ భవనాల్లో ఒకటి, రెండు టవర్లను షాపూర్జీ పల్లోంజీ, మూడు, నాలుగు టవర్లను ఎల్ అండ్ టీ, ఐదో టవర్‌ను ఎన్‌సీసీ సంస్థలు నిర్మించనున్నాయి.

**రాఫ్ట్ ఫౌండేషన్ విధానం అంటే..**

నిర్ణీత ప్రాంతం మొత్తాన్ని కాంక్రీట్‌తో నింపే ప్రక్రియనే రాఫ్ట్ ఫౌండేషన్ విధానంగా పేర్కొంటారు. ఒక రకంగా చెప్పాలంటే స్టీలు, కాంక్రీటుతో అత్యంత పటిష్ఠమైన, మందపాటి కాంక్రీట్ దిమ్మెను నిర్మించడమే.

సాధారణంగా నేల లోతు నుంచి స్తంభాలు వేసి పునాది నిర్మించాలంటే గుంతలు తవ్వాలి. బోర్లు వేసి స్టీలు పెట్టాలి. కాంక్రీట్ పోయాలి.. కనీసం నెలన్నర వ్యవధి పడుతుంది. అదే రాఫ్ట్‌లో అయితే మూడు రోజుల్లో పునాది వేయొచ్చు. పైల్ విధానంతో పోలిస్తే ఖర్చు ఎక్కువైనా నిర్మాణం పటిష్ఠంగా ఉంటుంది.

**నేల స్వభావానికి అనుగుణంగా..**

నేల స్వభావానికి అనుగుణంగా భవన విస్తీర్ణం, ఎత్తుకు తగినట్లు పునాది ఎలా ఉండాలనేది నిర్ణయిస్తారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటిదాకా పైల్ ఫౌండేషన్ విధానంలో పనులు చేస్తున్నారు. సచివాలయ భవనాలకే రాఫ్ట్ ఫౌండేషన్‌లో పునాది వేస్తున్నారు. 72 గంటలపాటు నిరాటంకంగా పనులు చేస్తారు. మూడోపార్టీగా వ్యవహరిస్తున్న ఐఐటీ చెన్నై నిపుణులు కాంక్రీట్‌మిక్స్‌ను డిజైన్ చేశారు.

## స్కూలు బస్సు బోల్తా..
### 35 మందికి గాయాలు

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం కాంగ్రాలోని లంజ్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులతో వెళున్న స్కూలు బస్సు ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న 35 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయాల పాలైన విద్యార్థులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. వీరంతా ధర్మశాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం తలపెట్టిన ర్యాలీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

## ప్రభుత్వ పండగగా
# విశాఖ ఉత్సవ్



విశాఖపట్నం : విశాఖ ఉత్సవ్‌ను ముఖ్యమంత్రి ప్రభుత్వ పండగగా ప్రకటించడం హర్ష నీయమని రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించా లన్నారు. విశాఖ ఉత్సవాలు ఆర్కే బీచ్ ప్రధాన వేదికతో పాటు శిల్పారామంలో, ఎర్ర మట్టి దిబ్బలు వేదికలు చేయనున్నట్లు తెలిపారు. నగర నడిబొడ్డున గల సెంట్రల్ పార్క్‌లో ఫ్లవర్ షో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంవిపి కాలనీ ఏ.ఎస్. రాజా మైదానంలో వుడా ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి గంటా శ్రీనివాసరావు అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి పొందిన శారదకు 15 వేల రూపాయల పట్టుచీరను మంత్రి అందజేశారు. ద్వితీయ బహుమతి శారదకు తృతీయ బహుమతి పొందిన లక్ష్మీలకు మంత్రి గంటా శ్రీనివాసరావు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వుడా చైర్మన్ బసంత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలులో 200 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

## విశాఖలో ప్రజా శాంతి పార్టీ రాష్ట్ర కార్యాలయం
### 29న ప్రారంభించనున్న డా. కె.ఎ. పాల్



విశాఖపట్నం : ప్రజా శాంతి పార్టీ రాష్ట్ర కార్యాలయం విశాఖపట్నం లో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ డా. హిప్నో కమలాకర్ తెలియచేసారు. డిసెంబరు 29 ఉదయం 10గం.లకు ప్రపంచ శాంతి రాయబారి, విశ్వ విఖ్యాత సువార్తకులు, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కె.ఎ. పాల్ స్వయంగా ప్రారంభిస్తా రన్నారు. అనంతరం 13 జిల్లాల నుంచి వచ్చిన అభిమానులు, రాజకీయ ఔత్సాహికులతో సమావేశమవుతారన్నారు. పార్టీ నిర్మాణం, అభివృద్ధి గురించి వారితో చర్చిస్తారన్నారు 175 శాసనసభ, 25 పార్లమెంట్ నియోజకవర్గాలు, 13 జిల్లాల కన్వీనర్ల నియామకానికి సంబంధించి సూచనలు, సలహాలు, ప్రతిపాదనలు స్వీకరిస్తారన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీల ఏర్పాటు గురించి కార్యాచరణను ప్రకటిస్తారన్నారు. 13 జిల్లాల్లో పార్టీ ప్రచారం, రానున్న శాసనసభ, పార్లమెంట్, పంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మేధోపరమైన చర్చలు జరుపుతారన్నారు. కావున ప్రజా శాంతి పార్టీ ఆసక్తి పరులందరూ 43-5-32/ఎ, రేల్వే న్యూ కాలనీ, శ్రీకన్య థియేటర్ దగ్గర, విశాఖపట్నం చిరునామా లో డిసెంబర్ 29, ఉదయం 10 గం. లకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలను 6302282212, 9550980590, 9849130141, 9390044032 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

## ఘనంగా స్టీల్‌ప్లాంట్ ఆసుపత్రి 27వ వార్షికోత్సవం




విశాఖపట్నం : విశాఖ స్టీలు ప్లాంట్ ఆసుపత్రి 27వ వార్షికోత్సవం గురువారం ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. స్టీలు ప్లాంటు ఏర్పాటు చేసిన తరువాత దీనిని నిర్మించి అప్పటి నుంచి నిరంతరాయంగా ఉద్యోగులకి ఈ ఆసుపత్రి ద్వారా సేవలు అందిస్తూ వస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఎంతో నిబద్ధతో పనిచేస్తున్నారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓఆర్ రమణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పాచీ క్రిష్ణమూర్తి గోల్డ్ పథకాన్ని పి.వరలక్ష్మికి అందజేశారు. 2018 ఉత్తమ నర్స్ గా విమలకుమారిని ఎంపిక చేసి గోల్డ్ మెడల్ ను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ ఐ ఆసుపత్రి గ్లూకోమా సేవల ఇన్చార్జి డాక్టర్ రవీంధ్ర మాట్లాడుతూ, కంప్యూటర్లు, సెల్ ఫోన్లు అధికంగా వినియోగించడం ద్వారా కంటి పాప దెబ్బతినే అవకాశం వుందని, అవసరం మేరకే వినియోగించాలని సూచించారు. ఏ రకమై ఆహార నియమాల ద్వారా కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చో ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. అనంతరం ప్లాంటు సాధించిన ఉత్పత్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు ఉమ, గార్గేయ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విశేష సేవలు అందించిన పారామెడికల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి వైద్యులు, అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అవంతికి సాటెవరు?

**తొలిసారి ఎమ్మెల్యేగా చేసినప్పుడే సంక్షేమానికి క్యారాఫ్ ఖ్యాతి**

**ఎంపీగా గెలిచాక ఏడు నియోజకవర్గాల్లో విపరీతంగా పెరిగిన గ్రాఫ్**

**ఎమ్మెల్యేగా ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా గెలుపే**



అనకాపల్లి : అవంతి శ్రీనివాసరావు.... విశాఖ జిల్లా రాజకీయాల్లో దశాబ్ద కాలంగా మార్మోగిపోతున్న పేరు. ప్రస్తుతం అనకాపల్లి ఎంపీ గా ఉన్న ఈయన మునుపు భీమిలి ఎమ్మెల్యే గా కూడా పని చేశారు. అప్పుడైనా ఇప్పుడైనా అవంతి అంటే అభివృద్ధి... అభివృద్ధి అంటే అవంతి. ఇదే ప్రజల భావన. ఎందుకంటే ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే ఆయన అప్పటి ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించి కనీవినీ ఎరగని రీతిలో సుమారు 400 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేశారు. తర్వాతి కాలంలో తెలుగు దేశం పార్టీ ఆయనను అనకాపల్లి ఎంపీ గా పోటీకి దించినప్పుడు అప్పటికే అవంతి రాజకీయ సామరస్యత, అభివ ృద్ధి కాంక్ష గురించి తెలిసిన పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలు రెండో ఆలోచన లేకుండా బంపర్ మెజార్టీ తో ఆయనను గెలిపించారు. ఆ తర్వాత ఆయన కూడా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్నారు. గతంలో ఎంపీలు అయితే ఏదో ఆరు నెలలకు ఒకసారి నియోజకవర్గ కేంద్రానికి వచ్చి తమ వద్ద ఉన్న నిధులను ఎమ్మెల్యేలకు పంచి వెళ్లిపోయేవారు. మళ్లీ మరో ఆరు నెలల వరకు వారి ఆచూకీ ఉండేది కాదు. కానీ అవంతి ఎంపీ అయ్యాక ఆ పదవికి గల బాధ్యత ఏమిటో చాటి చెప్పారు. తరచుగా నియోజకవర్గంలో ఉన్న అనేక ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటున్నారు. అంతే కాకుండా గ్రామాలను దత్తత తీసుకునే విషయంలో నాలుగు గ్రామాలను ఏక కాలంలో దత్తత తీసుకుని సార్వత్రికంగా అభివ ృద్ధి చేస్తున్నారు. తన నిధులను వెచ్చించడంతో పాటు పరిశ్రమల సాయం తీసుకుని దత్తత గ్రామాలను ఎంతో అభివ ృద్ధి చేశారు. ముఖ్యంగా చెప్పుకుంటే అనకాపల్లి ఆనందపురం రహదారి విస్తరణ, తుని - కొత్తవలస రైల్వే ట్రాక్ నిర్మాణం తో పాటు అనకాపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ, ఎస్కలేటర్ ఏర్పాటు వంటివి అవంతి సాధించిన విజయాల్లో కొన్ని. అలాగే ఎన్నో సార్లు ఎన్నో సమస్యలపై పార్లమెంటులో అనకాపల్లి గళం వినిపించిన ఎంపీగా కూడా అవంతి పేరు గడించుకున్నారు.ఇలా ఎనలేని సేవలు అందించి అవంతి అందరికీ చేరువయ్యారు.

ఇలాంటి వ్యక్తి ఏదైనా నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా గనుక ఉంటే ఆ నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా ఉంటుందనేది నిస్సందేహం.

ఇకపోతే ఈ రోజు ఏడు నియోజకవర్గాల్లో అవంతికి ఉన్న గ్రాఫ్ ఆషామాషీగా లేదని, ఆయన ఎక్కడ నుంచి బరిలోకి దిగినా గెలుపు గ్యారంటీ అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బాక్సింగ్ డే టెస్టు రెండో రోజూ బ్యాట్స్‌మెన్‌దే

● శతకంతో రాణించిన పుజారా ● టీమిండియా 443/7 డిక్లేర్డ్.. ఆసీస్ 8/0



మెల్‌బోర్న్: ఆసీస్‌తో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో భారత బ్యాట్స్‌మెన్ అదరగొట్టారు. రెండో రోజు మ్యాచ్‌లో పుజారా శతకంతో రాణించగా.. కోహ్లీ, రోహిత్ శర్మ అర్ధ శతకం చేయడంతో టీమిండియా భారీ స్కోరు చేసింది. తొలి ఇన్నింగ్స్‌ను టీమిండియా 443/7 వద్ద డిక్లేర్ చేసింది. 215/2 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన కోహ్లీసేన రెండో రోజు 228 పరుగులను జోడించింది. తొలి ఇన్నింగ్స్‌లో పాట్ కమిన్స్‌కు మూడు వికెట్లు, మిచెల్ స్టార్క్‌కు రెండు, హేజిల్‌వుడ్, నాథన్ లైయన్ చెరో వికెట్ దక్కాయి.

**ఆరంభం అదిరింది..**

రెండో రోజు బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా మ్యాచ్‌ను ఘనంగా ఆరంభిం చింది. మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే కోహ్లీ అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో ఉన్న పుజారాతో కలిసి చెలరేగి ఆడాడు.

ఈ జోడీ చాలాసేపటి వరకు పైన్ సేనకు ముచ్చెమటలు పట్టించింది. కోహ్లీ మూడుసార్లు స్టార్క్‌కు చిక్కబోయి తప్పించుకున్నాడు.

అయితే నాలుగో సారి మాత్రం స్టార్క్ మార్క్ పనిచేసింది. 122వ ఓవర్లో స్టార్క్ వేసిన బంతిని ఫించ్ చేతికిచ్చి కోహ్లీ పెవిలియన్ చేరాడు. బంతిని భారీ షాట్‌గా మలచాలనుకునే ప్రయత్నంలో ఔటయ్యాడు. దీంతో టెస్టు కెరీర్‌లో మరో శతకాన్ని తన ఖాతాలో వేసుకోవాలన్న కోహ్లీ కల చెదిరింది. తొలి రోజు నుంచి ఆసీస్ బౌలర్లను పరుగులు పెట్టిస్తున్న కోహ్లీ-పుజారా జోడీని స్టార్క్ విడదీశాడు. వీరిద్దరూ మూడో వికెట్ నష్టానికి 170 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

**నయావాల్ మెరుపు శతకం..**

తొలి ఇన్నింగ్స్‌లో మయాంక్ తర్వాత మ్యాచ్ అంటే పుజారాదే. నిన్నటి నుంచి క్రీజులో నిలదొక్కుకుని ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్న పుజారా తన టెస్టు కెరీర్‌లో 17వ శతకాన్ని నమోదు చేశాడు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com